# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 165 | శుక్రవారం 13-06-2025 | పేజీలు : 12 | వెల-3


# ఘోర ప్రమాదం..

## కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానం

- అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిందిఓలండన్
- గ్యాట్విక్‌కు బయలుదేరిన ఏఐ171 విమానానికి ప్రమాదం
- టేకాఫ్ అయిన ఐదు నిమిషాలకే దురెటన
- విమానంలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది
- క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలింపు, సహాయక చర్యలు కొనసాగింపు
- ప్రయాణికుల సమాచారం కోసం ఎయిర్ ఇండియా ప్రత్యేక హాట్‌లైన్ ఏర్పాటు

2లో







## 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10,091 కోట్లు ఖర్చు

ఎన్డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో అతి ముఖ్యమైన తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నేటి నుంచి తల్లికి వందనం అమలు చేస్తామన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం**
**విమానంలో 242 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది**
**స్పందించిన ఏపీ సీఎం చంద్రబాబు**
**ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**



అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి,

## ఒకే ఒక్కడు...




## పోస్టింగులపై గందరగోళం..



### వ్యవసాయ అనుబంధ శాఖల్లో వివాదాస్పదంగా ఉద్యోగుల బదిలీలు

వ్యవసాయ అనుబంధ శాఖల్లో ఉద్యోగుల బదిలీలు, పోస్టింగులు గందరగోళంగా మారాయి. ఒకే స్థానంలో ఐదేళ్లకు మించి పనిచేస్తున్న వారిని, ఎక్కడైనా రెండేళ్లు పనిచేసిన వారిని, ఆరోగ్య కారణాలతో బదిలీ కోరుకున్న వారిని బదిలీ చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలిస్తే.. కొందరు ఉద్యోగుల విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగింది. సిఫారసులతో బదిలీలు చేసేసిన ఉన్నధికారులు.. కొందరిని అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ పేరుతో ఇష్టారాజ్యంగా బదిలీలు చేసి, పలువురికి పోస్టింగ్‌లు చూపలేదు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల్లో దశాబ్ద కాలంగా ఒకే కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులను కదిలించకుండా, జిల్లాల్లో ఐదేళ్లు దాటని ఉద్యోగులను మార్చడం వివాదస్పదమైంది. బదిలీల కౌన్సెలింగ్ జాబితాలో తమ స్థానాలను ఖాళీ పోస్టులుగా చూపకుండానే మరొకరికి పోస్టింగ్‌లు ఇచ్చి, తమకు మాత్రం పోస్టింగ్‌లే ఇవ్వలేదని పలు శాఖల ఉద్యోగులు వాపోతున్నారు. ఓవైపు మంత్రులు, ఎమ్మెల్యేల సిఫారసులతో బదిలీలు, పోస్టింగ్‌లు ఇచ్చిన ఉన్నతాధికారులు..



## మూడు ప్యాకెట్లు.. ఆరు సీసాలు

### పట్టించుకోని పోలీసు, ఎక్సైజ్

**గోకవరంలో యథేచ్ఛగా సారా తయారీ**
**కుటీర పరిశ్రమగా మారిన వైనం**
**ఇక్కడి నుంచే ఇతర ప్రాంతాలకు..**
**బెల్లం రవాణాపై నియంత్రణే లేదు?**
**కుటుంబాలు ఛిన్నాభిన్నం**

పల్లెల్లో సారా తయా రీ మూడు ప్యాకెట్లు, ఆరు సీసాలుగా సాగుతోంది. రోజు రోజుకూ ఊటలా పెరిగిపో తోంది. చాలా గ్రామాల్లో కుటీర పరిశ్రమగా మారింది. దీన్ని అరి కట్టాల్సిన పోలీసు, ఎక్సైజ్ అధికారు లు మిన్నకుండిపోతుండగా...




## నిర్మాణం సరే.. నీరేదీ?

**ప్రారంభానికి నోచుకోని మాతల ఎత్తిపోతల పథకం**
**ప్రారంభానికి నోచుకోని మాతల ఎత్తిపోతలు**
**2018లో రూ.9.70 కోట్లతో పథకానికి శ్రీకారం**
**పనులు పూర్తయి ఆరేళ్లయినా దిష్టిబొమ్మలా..**
**వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే నిర్లక్ష్యం**
**ఏడు గ్రామాల రైతులకు అందని సాగునీరు**

కొత్తూరు మండలం మాతల ఎత్తిపోతల పథకం పనులు పూర్తయినా.. ప్రారంభించేందుకు పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వంశధార నీటిని సద్వినియోగించేలా.. రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు రూ.కోట్ల వ్యయంతో 2018లో ఈ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. పనులు పూర్తయి ఆరేళ్లు కావస్తున్నా.. దీనిని ప్రారంభిం చకపోవడంతో అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది. రూ.కోట్లాది నిధులు వ ృథాగా మారాయి. తమకు సాగునీరు అందక ఇబ్బందులు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంశధార నది ఎగువ భాగం, ఒడిశా సరిహద్దున ఉన్న కొత్తూరు మండలంలో బలద, మాతల, పెనుగోటవాడ, హంస,

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం



**లండన్ వెళుతున్న విమానం కూలిపోవడం ఊహించలేమని పవన్ కల్యాణ్ వ్యాఖ్య**
**242 మందితో వెళుతున్న విమానం టేకాఫ్ అయ్యాక ప్రమాదం**
**వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడం మహా విషాదమన్న పవన్**
**మృతుల కుటుంబాలకు దేశం బాసటగా నిలవాలని పిలుపు**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్గ్రారేతి వ్యక్తం చేశారు. ఈ దురెటన అత్యంత విషాదకరమని, ఊహించలేనిదని ఆయన గురువారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, అహ్మదాబాద్ నుంచి 242 మందితో లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే

# 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10,091 కోట్లు ఖర్చు

ఎన్డీఏ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో అతి ముఖ్యమైన తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా 67 లక్షల మంది విద్యార్థులకు రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కూటమి పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమాన్ని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు.

**15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం.. !**
ఎన్నికల కు ముందు సూపర్ సిక్స్ లో అతి కీలకమైన పథకం తల్లీ కి వందనం అన్న చంద్రబాబు,రూ.10,091 కోట్లలో రూ.1300 వందల కోట్లు పాఠశాల అభివృద్ధి కి కేటాయిస్తామన్నారు. గత ప్రభుత్వాలు ఏ ఏ నిబంధనలు పాటించారు ఇప్పుడు అవే వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. సంపద సృష్టించి ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఉపయోగిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం. అయితే అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తున్నామని ఏపీ సీఎం తెలిపారు.

**రైల్వే ప్రయాణికులకు అదిరిపోయే శుభవార్త.. వెయిటింగ్ లిస్ట్‌పై కీలక నిర్ణయం!**

గత ప్రభుత్వం 42,61,965 మందికి మాత్రమే అమ్మ ఒడి కింద ఇస్తే.. మేం 67,27,164 మందికి వర్తింపజేశాం. ఇంట్లో ఒకరికి ఇస్తే మిగిలిన వారికి ఇబ్బంది అవుతుందని అందరికీ ఇస్తున్నామని సీఎం తెలిపారు. అప్పటితో పోలిస్తే అదనంగా 24,65,199 మందికి ఇస్తున్నాం. అప్పుడు రూ.5,540 కోట్లు కేటాయిస్తే.. ఇప్పుడు రూ.8,745 కోట్లు ఖర్చు చేస్తున్నాం. అంటే గతం కంటే రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నామని చంద్రబాబు తెలిపారు. తల్లి ఖాతాలోనే రూ.15000 వేస్తున్నాం. ఒక వేళ తల్లి లేకపోతే తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు జిల్లా కలెక్టర్ నిర్ధరించిన ప్రకారం వారి ఖాతాల్లో వేస్తాని స్పష్టం చేశారు. తల్లికి వందనం జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచమన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్ది సహాయం అందిస్తాం. దానికోసం జూన్ 26 వరకు ఫిర్యాదులు స్వీకరించి 30న తుది జాబితాను ప్రకటిస్తాం" అని చంద్రబాబు తెలిపారు. అడ్మిషన్లు అయ్యాక 1 తరగతి... కి కూడా డబ్బులు అందుతాయి. గతం లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉంటే రాజకీయాలలో పోటీ కి అనర్హులు. కానీ ఇక పై తక్కువ పిల్లలు ఉంటే అనర్హులుగా ఉండేలా చట్టాలు వస్తాయని చంద్రబాబు అన్నారు. బటన్ నొక్కుతున్న అంటూ గత ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని చిన్నా భిన్నం చేశారన్నారు,.రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి ఉద్యోగులకు సరైనా జీతాలు కూడా గత ప్రభుత్వం ఉవ్వలేకపోయిందని ఆరోపించారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4కోట్ల మంది ఆకలి తీరుస్తోందన్నారు.నిరుద్యోగ భృతి కూడా వీలైనంత త్వరగా ఇవ్వటానికి ప్రయత్నం చేస్తామన్నారు.రాష్ట్రం లో ప్రతి ఒక్కరికి మెరుగైన జీవన పాలన అందించాలన్నది కూటమి సర్కార్ లక్ష్యం అని చంద్రబాబు తెలిపారు.

# ఘోర ప్రమాదం..

## కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానం

ఎయిర్ ఇండియా విమానంలో ఉన్న 242 మంది ప్రయాణికులు, సిబ్బంది అందరూ మరణించారు. లండన్ వెళ్తున్న విమానం గురువారం మధ్యాహ్నం గుజరాత్‌లోని అహ్మదాబాద్ విమానాశ్రయం సమీపంలోని మేఘనినగర్‌లో కూలిపోయింది. గుజరాత్‌లోని అహ్మదాబ్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. టేకాఫ్ సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రాథమిక నివేదిక ప్రకారం విమానంలో 242 మందికి పైగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. సాంకేతిక లోపం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం మేరకు ఘటనాస్థలానికి 12 ఫైరింజన్లు చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఎంతమంది చనిపోయారనే దానిపై ఇంకా క్లారిటీ లేదు.

**కుప్పకూలిన విమానంలో మాజీ సీఎం** ఈ విమానం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే ఎయిర్‌పోర్టు నుంచి 15 కిలోమీటర్ల దూరం వెళ్లాక ఈ ప్రమాదం జరిగిందని అధికారులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన స్థలంలో పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

**పక్షులు ఢీకొట్టడం వల్లే విమాన ప్రమాదం.. !** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. ఆ విమానాన్ని పక్షులు ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగి ఉండోచ్చని పలువురు నిపుణులు భావిస్తున్నారు.

**భర్తను చూడకుండానే....** రాజస్థాన్‌కు చెందిన ఖుష్బూకు ఈ మధ్యనే పెళ్లయింది. ఆమె భర్త లండన్‌లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నాడు. ఈ క్రమంలో భర్తను కలుసుకునేందుకు ఖుష్బూ బయలు దేరింది. పెళ్లి తర్వాత తొలిసారి తన భర్తను కలిసేందుకు వెళ్తూ విమాన ప్రమాదంలో మృతి చెందింది.

# మూడు ప్యాకెట్లు.. ఆరు సీసాలు

పల్లెవాసులు మత్తులో జోగు తున్నారు.గోకవరం మండలంలో సారా తయారీ లేని గ్రామం ఉందంటే ఆశ్చర్యపోవాల్సిందే. ఇక్కడ నుంచే సారా ఇతర ప్రాంతా లకు అక్రమంగా రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో దొరికే మద్యం ధర కంటే తక్కువ ధరకు లభిస్తుండడంతో దానివైపే మం దుబాబులు మొగ్గుచూపుతున్నారు. పెళ్లైన వాళ్ల తోపాటు, యువకులు ఈ వ్యసనానికి బానిసల వుతున్నారు. దీంతో చాలా కుటుంబాలు కుదేల వుతున్నాయి. గంజాయిపై ఉక్కుపాదం మోపు తున్న ప్రభుత్వం సారా తయారీ, విక్రయాలకూ కళ్లెం వేయాలని పలువురు కోరు తున్నారు.

**వేల లీటర్ల తయారీ** మండలంలోని గంగంపాలెం, మల్లవరం, తిరుమలాయపాలెం, వెదురుపాక, ఇటికాయిల పల్లి, కామరాజుపేట, రంపయర్రపాలెం తదితర గ్రామాల్లో నిత్యం వేల లీటర్ల సారా ఉత్పత్తి అవు తున్నట్టు సమాచారం. ఆయా గ్రామాల్లో మందు బాబులకు సరపడా మందు నిల్వ ఉంచుకొని మిగతా దాన్ని మండలంలోని పలు గ్రామాలతో పాటు గండేపల్లి, జగ్గంపేట, కోరుకొండ, రంప చోడవరం, గంగవరం మండలాలకు తరలిస్తు న్నట్టు తెలుస్తోంది.

**24 గంటల్లో రెడీ..** గతంలో నల్లబెల్లం, అమ్మోనియా కలిపి వారం, పది రోజుల పాటు ఊరించిన తర్వాత సారా బయటకు వచ్చేది. ఇపుడు ఆ పరిస్థితి లేదు. 24 గంటలు ఊరించిన తరువాత అందు లో ఒక రకమైన పొడి కలిపి సారా కాస్తున్నారు. అలా తయారుచేసిన సారాను తాగితే వెంటనే కిక్కు ఎక్కుతుంది. దీనివల్ల మనిషి నాడీ వ్యవ స్థపై పట్టు కోల్పోయి ఇష్టానుసారంగా ప్రవర్తి స్తున్నారు. గతంలో సంబంధిత శాఖల అధికా రులు సారీ తయారీ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టేవారు. ఇప్పుడు అటు వంటి చర్యలేమీ కనిపించడంలేదు. దీంతో సారా తయారీ, విక్రయాలు పగలు, రాత్రి అనే తేడా లేకుండా వ్యాపారం సాగుతోంది.

**తోటల్లో స్థావరాలు** మండలంలోని పలు గ్రామాల్లో మామిడి, జీడి మామిడి తోటలు అధికంగా ఉన్నాయి. ఈ తోటలను కొంతమంది సారా వ్యాపారులు ఆవా సాలుగా ఏర్పాటు చేసుకొని స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారు. ముఖ్యంగా తోటల్లో పుష్కలంగా నీరు లభించే ప్రాంతాన్ని ఎంచుకొని ఆ దగ్గరిలో జనసంచారం లేని ప్రాంతంలో సారీ తయారీకి ఉపక్రమిస్తున్నారు. అలాగే మల్లవరం, రంపయర్రంపాలెం, తిరుమలాయపాలెం అటవీ ప్రాంతాల్లో కూడా సారా తయారీ మూడు డ్రమ్ములు, ఆరు బకెట్లు తరహాలో సాగుతోంది.

**బెల్లంపై నియంత్రణ లేక..**
సారా తయారీకి అతిమూల పదార్థమైన నల్లబెల్లం, తెల్లబెల్లం రవాణాపై అధికారులు దృష్టి సారించడంలేదనే విమర్శలు ఉన్నాయి. గతంలో నల్లబెల్లంతోనే సారా తయారీ జరిగేది. నల్లబెల్లంతో తయారుచేసిన సారాను తాగితే కిక్కు ఎక్కువుగా ఉంటుందని మందుబాబులు చెప్పుకొచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మా రిపోయింది. నల్లబెల్లం సరఫరా తగ్గడంతో గృహ అవసరాల కోసం వినియోగించే తెల్లబె ల్లానే సారా తయారీకీ ప్రస్తుతం ఎక్కువుగా వినియోగించేస్తున్నారు. దీనికితోడు నల్లబెల్లం అయితే సారా దిగుబడికి ఎక్కువ సమయం పడుతుంది. అదే తెల్లబెల్లం వాడితే తక్కువ ఖర్చు అవ్వడంతోపాటు, సారా తయారీ ప్రక్రి య కూడా తొందరగా పూర్తవుతుంది. కిర్లంపూ డి మండలానికి చెందిన ఓవ్యక్తి కేవలం సారా తయారీదారుల కోసం రోజు విడిచి రోజు తెల్ల బెల్లాన్ని టన్నుల కొద్ది గోకవరం తీసుకువచ్చి వ్యాపారం చేయడం గమనార్హం. తెల్లబెల్లం కా వడంతో సదరు వ్యక్తిపై అధికారులు దృష్టి సారించడం లేదు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ఆవేదనకు గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికులు, విమాన సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో పాటు, ఈ ఘటన వల్ల ప్రభావితమైన స్థానిక నివాసితుల గురించి తాను ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన చాలా బాధాకరం" అని చంద్రబాబు వివరించారు. బాధిత ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వారందరి కోసం తాము ప్రార్థనలు చేస్తున్నామని, ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో గురువారం పెను విషాదకర సంఘటన చోటుచేసుకుంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది. ఈ దురెటన నగరంలోని మేఘాణి ప్రాంతంలో సంభవించినట్లు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, ప్రణాళిక ప్రకారం లండన్‌కు పయనమైన ఈ విమానం, గాల్లోకి లేచిన కొద్ది నిమిషాలకే సాంకేతిక సమస్యలు తలెత్తాయో లేక మరేదైనా కారణమో తెలియదు కానీ, అదుపుతప్పి నేలకూలింది. ప్రమాదం జరిగిన వెంటనే విమానం నుంచి దట్టమైన నల్లటి పొగలు ఆకాశంలోకి ఎగిసిపడ్డాయి. కిలోమీటర్ల దూరం వరకు ఈ పొగలు వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

# పోస్టింగులపై గందరగోళం..

బదిలీల జీవోకు విరుద్ధంగా వ్యవహరించారన్న విమర్శలు వస్తున్నాయి. వ్యవసాయశాఖలో కొన్ని పోస్టుల విషయంలో అధికార పార్టీ నేతల సిఫారసులను పక్కన పెట్టేసి, ఓ యూనియన్ నేత ఒత్తిళ్లతో పోస్టింగ్‌లు మార్చేసినట్లు తేలింది. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి లోకేశ్‌కు తెలియకుండానే బదిలీలు, పోస్టింగ్‌లు ఇచ్చినట్లు తెలిసింది. దీనిపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో మళ్లీ మార్పులు చేసినట్లు సమాచారం. వ్యవసాయ శాఖ డైరెక్టరేట్‌లో ఐదేళ్లు దాటి పనిచేస్తున్న ఉద్యోగిని ఇప్పుడు కూడా మార్చకుండా, అక్కడే కొనసాగించడంతో ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పశుసంవర్ధక శాఖలో ఐదేళ్లు దాటని తమను మార్చారని ఉత్తరాంధ్రకు చెందిన పశువైద్య దంపతులు.. మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకొచ్చారు. మంత్రి జోక్యంతో ఒకరి సమస్యకు పరిష్కారం చూపారు

# నిర్మాణం సరే.. నీరేదీ?

కుద్దిగాం, మాకవరం, వీరనారాయణపురం గ్రామాల రైతులు ఏటా సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామాల్లో సుమారు 1300 ఎకరాల పంట భూములకు నీరు అందక వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. ఈక్రమంలో రూ.వేలలో పెట్టుబడి పెట్టినా.. సాగునీరు పూర్తిస్థాయిలో లేక పంట కోల్పోయి.. ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ విషయాన్ని టీడీపీ ప్రభుత్వ హయంలో అప్పటి పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు రైతులకు సాగునీటి సమస్య పరిష్కరించేలా.. కొత్తూరు మండలం మాతల వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించాలని టీడీపీ ప్రభుత్వం నిర?యించింది. వంశధార నది నుంచి ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించేలా ప్రణాళిక రూపొందించింది. అలాగే ఏడు గ్రామాల పరిధిలోని ఎనిమిది చెరువుల్లో ఎత్తిపోతల పథకం ద్వారా నీరు నింపితే రైతులకు పుష్కలంగా సాగునీరంది.. పంటలు సుభిక్షంగా పండుతాయని భావించింది. 2018లో నాబార్డు ఐఆర్‌డీఎఫ్ నుంచి రూ.9.70 కోట్లు నిధులతో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కాంట్రాక్టర్ నిరీ?త కాలంలో ఏడాదిలోపే పనులు పూర్తిచేశారు. ఇంతలో సార్వత్రిక ఎన్నికలు రాగా.. ప్రభుత్వం మారిపోయింది. వైసీపీ అధికారంలోకి వచ్చింది. టీడీపీ హయాంలో నిర్మించిన ఈ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తే.. ఆ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతో వైసీపీ పాలనలో ఐదేళ్లూ.. అప్పటి ఎమ్మెల్యే రెడ్డిశాంతి నిర్లక్ష్యం చేశారు. కాంట్రాక్టర్‌కు పెండింగ్ బిల్లులు సైతం అందించలేదు. పనులు పూర్తయినా.. ఎత్తిపోతల పథకం ప్రారంభించకపోవడంతో సాగునీటి ఇబ్బందులు తప్పడం లేదని ఆయా గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుత పాలకులు, అధికారులు స్పందించి.. ఈ పథకాన్ని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై నీటిపారుదలశాఖ ఈఈ సుబ్రహ్మణ్యం వద్ద ప్రస్తావించగా.. 'ఎత్తిపోతల పథకం పనులు పూర్తయిన తర్వాత ప్రభుత్వం మారడంతో ఎవరూ ప్రారంభించలేదు. నదిలో వేసిన నీటిపంపు కూరుకుపోయింది. నది ప్రవాహం తక్కువగా ఉండడంతో ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందడం లేదు. నదిలో మళ్లీ కొత్తగా కొంతదూరం పైపులు వేసి నీటిని మళ్లించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామ'ని తెలిపారు.

**ఏడు గ్రామాలకు..** మాతల ఎత్తిపోతల పథకం ప్రారంభించి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తే ఏడు గ్రామాల రైతులకు పుష్కలంగా పంటలు పండుతాయి అధికారులు స్పందించి ఈ ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేలా ప్రయత్నం చేయాలి.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికరం

కుప్పకూలిపోయిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విమానం సమీపంలోని వైద్య కళాశాల వసతిగృహ భవనాలపై కూలిపోవడం పెను విషాదానికి దారితీసిందని ఆయన తెలిపారు. ఇటువంటి దురదృష్టకర సంఘటన జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర దిగ్రారేతికరం. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం... టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడాన్ని ఊహించలేకున్నాం. వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో ఇది ఒక మహా విషాదంగా మిగిలింది" అని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలవాల్సిన అవసరం ఉందని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మెడికల్ కాలేజీ హాస్టల్ పై కూలిన విమానం...

## ఐదుగురు వైద్య విద్యార్థుల మృతి

గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే బీజే మెడికల్ కాలేజీ విద్యార్థుల హాస్టల్‌పై కుప్పకూలడం తెలిసిందే. ఈ ఘోర దురెటనలో నలుగురు అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, ఒక పోస్ట్ గ్రాడ్యుయేట్ రెసిడెంట్ సహా మొత్తం ఐదుగురు మరణించారు. అనేక మంది విద్యార్థులు, వైద్యులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో అహ్మదాబాద్ నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వివరాల్లోకి వెళితే, ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం 230 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది, ఇద్దరు పైలట్లతో కలిపి మొత్తం 242 మందితో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1:38 గంటలకు లండన్‌కు బయలుదేరింది. అయితే, టేకాఫ్ అయిన కొద్ది సేపటికే, కేవలం 825 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడే విమానం పైకి లేవడంలో విఫలమై, సమీపంలోని బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనాన్ని బలంగా ఢీకొట్టింది.

# విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ.

**ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలి.**

**ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఎదగాలి .**

**రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 12:** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల భవనంలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫామ్ లను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పున ప్రారంభ కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాములను అందించడం గొప్ప విషయమని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యపై దృష్టిపై సారించారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాములను కుట్టించడానికి మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని వివరించారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు ఇప్పటికే 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, రానున్న రోజుల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు మరో 150 కంప్యూటర్లు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని, ఉపాధ్యాయులు సైతం పాఠశాలల్లో విద్యార్థి తరహాలో కొనసాగుతూ నాణ్యమైన విద్యను అందించేందు కృషి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెదిగిలినప్పుడే విద్యార్థినీ, విద్యార్థులు మంచి పౌరులుగా ఎదుగుతారని సూచించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని, పిల్లలు ఆరోగ్యకరంగా ఉండేందుకు వారికి సూచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.



# ఒకే ఒక్కడు.

**అహ్మదాబాద్‌లో కుప్పకూలి మంటల్లో చిక్కుకున్న ఎయిర్ ఇండియా విమానం**

**టేకాఫ్ అయిన కొద్దిసేపటికే జరిగిన ఘోర దురెటన**

**విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ, ఆచూకీ కోసం గాలింపు**

**ప్రాణాలతో బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విశ్వాస్ కుమార్**

**ఆత్మీయుల సమాచారం కోసం ఆసుపత్రి వద్ద బంధువుల దీనస్థితి**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. లండన్‌లోని గాట్విక్ నగరానికి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే కుప్పకూలి మంటల్లో చిక్కుకుంది. ఈ దురెటనలో పలువురు మరణించి ఉంటారని ఆందోళన వ్యక్తమవుతుండగా, అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డ ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కానీ, ఇదే విమానంలో ప్రయాణిస్తున్న అతడి సోదరుడు ఆచూకీ మాత్రం ఇంకా తెలియరాలేదు.

**టేకాఫ్ అయిన 30 సెకన్లకే...!** వివరాల్లోకి వెళితే, ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం, 230 మంది ప్రయాణికులు మరియు 12 మంది సిబ్బందితో కలిపి మొత్తం 242 మందితో గురువారం మధ్యాహ్నం 1:39 గంటలకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి గాట్విక్‌కు బయలుదేరింది. అయితే, టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే విమానం కుప్పకూలి మంటల్లో చిక్కుకుంది. ఈ ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డ 40 ఏళ్ల విశ్వాస్ కుమార్ రమేష్ అనే వ్యక్తిని అహ్మదాబాద్‌లోని అసర్వాలో గల సివిల్ ఆసుపత్రి జనరల్ వార్డులో చేర్పించారు. అతడి ఛాతీ, కళ్లు, పాదాలకు గాయాలయ్యాయి. "టేకాఫ్ అయిన 30 సెకన్లకే పెద్ద శబ్దం వినిపించింది, ఆ వెంటనే విమానం కూలిపోయింది. అంతా క్షణాల్లో జరిగిపోయింది," అని విశ్వాస్ ఒక జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. "నేను స్పృహలోకి వచ్చి చూసేసరికి నా చుట్టూ మృతదేహాలున్నాయి. భయంతో వణికిపోయాను. వెంటనే లేచి పరిగెత్తాను. విమాన శకలాలు అక్కడక్కడా చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఎవరో నన్ను పట్టుకుని అంబులెన్స్‌లో ఎక్కించి ఇక్కడికి తీసుకొచ్చారు" అని ఆయన తెలిపారు. తన వద్ద ఇంకా బోర్డింగ్ పాస్ ఉందని కూడా విశ్వాస్ చూపించారు.

**సోదరుడి కోసం ఆవేదన** బ్రిటిష్ పౌరుడైన విశ్వాస్, గత 20 ఏళ్లుగా లండన్‌లో నివసిస్తున్నారు. అతడి భార్య, పిల్లలు కూడా లండన్‌లోనే ఉన్నారు. కొద్ది రోజుల క్రితం కుటుంబ సభ్యులను కలిసేందుకు భారత్‌కు వచ్చిన ఆయన, తన సోదరుడు అజయ్ కుమార్ రమేష్ (45)తో కలిసి తిరిగి యునైటెడ్ కింగ్‌డమ్‌కు పయనమయ్యారు. "మేమిద్దరం దయ్యు వెళ్ళొచ్చాం. తను కూడా నాతోపాటే ప్రయాణిస్తున్నాడు, కానీ విమానంలో వేరే వరుసలో కూర్చున్నాడు. ఇప్పుడు అజయ్ కనిపించడం లేదు. దయచేసి అతడిని కనుక్కోవడంలో సహాయం చేయండి" అని విశ్వాస్ కన్నీటిపర్యంతమయ్యారు. ఎయిర్ ఇండియా వెల్లడించిన వివరాల ప్రకారం, విమానంలోని 230 మంది ప్రయాణికులలో 169 మంది భారతీయ పౌరులు, 53 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులు, ఒక కెనడియన్ ఉన్నారు. ప్రస్తుతం అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రి వద్ద విషాదకర వాతావరణం నెలకొంది. తమ ఆత్మీయుల క్షేమ సమాచారం కోసం బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఆందోళనతో ఎదురుచూస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



# డ్రైనేజీ మురుగు పారేదెలా..

# రోగాలకు నిలయాలు..





**ప్రభుత్వం, పాలకులు మారిన.. అధికారుల తీరు మారేనా..?**

**అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ..దుర్గంధ భరితం**

**బిక్కుబిక్కుమంటూ మెట్టవాసుల జీవనం..**

**నీటి కుంటను తలపిస్తున్న డ్రైనేజీ కాలువ..**

**వర్షం పడితే ఇళ్లల్లోకి మురుగు నీరు..**

**మురుగు నీరు పారే విధంగా చర్యలు చేపట్టండి..**

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్ట యందు డ్రైనేజీ మురుగు సమస్యతో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు నిర్మించిన డ్రైన్లు అసంపూర్తిగా ఉండడంతో, డ్రైనేజీ కాలవల్లోని మురుగునీరు ఎక్కడికి అక్కడే నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మెట్టవాసులు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.ప్రభుత్వం మారిన, పాలకులు మారిన, అధికారులు ఎవ్వరు పట్టించుకోవడంలేదని ఎక్కడి సమస్య అక్కడే ఉందని తెలిపారు. డ్రైన్లు అసంపూర్తిగా ఉండటంతో డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా లేకపోవడంతో, ఎక్కడి నీరు అక్కడే నిలబడి దుర్గంధం వెదజల్లుతుందన్నారు. వర్షాలు కురిసినప్పుడు డ్రైనేజీ లోని మురుగునీరు ఇళ్లల్లోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దీంతో దోమల దోమల విజృంభన ఎక్కువైంది. ఈ డ్రైనేజీ మురుగునీరు నిలబడిపోవడంతో, దోమలు బాగా వృద్ధి చెంది, రోగాల బారిన పడుతున్నారని తెలిపారు.గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్న జిల్లా యంత్రాంగం మాత్రం ఆ దిశగా దృష్టి సారించడం లేదు అని చర్చించుకుంటున్నారు. నంద్యాల– గాజులపల్లె రహదారిలోని ఆర్ అండ్ బి అధికారులు నిర్మించిన డ్రైన్లు అసంపూర్తిగా నిర్మించడంతో, మురుగునీరు నిలబడి పోవడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎటు చూసినా చెత్త చెదారంతో పేరుకో పోయి దోమలకు ఆవాసంగా మారి మలేరియా, డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వాపోతున్నారు. ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చలనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## పరమటూరుకు బస్సు వచ్చిందోచ్!

### ఎమ్మెల్యే బుడ్డాకు థాంక్స్!



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 12 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పరమటూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చింది. దీంతో గ్రామస్తులు సంబరపడిపోతున్నారు. గ్రామానికి బస్సు వచ్చిన సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు టెంకాయ కొట్టి బస్సుకు స్వాగతం పలికారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేక అటు విద్యార్థులు గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి నాయకులు తీసుకొని వెళ్లారు. ఈ మేరకు ఎమ్మెల్యే నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడిన మేరకు గ్రామానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అడిగిన వెంటనే గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బుడ్డాకు పరమటూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సాయిబాబా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పరమేశ్వరరెడ్డి, ఆవుల నాయుడు, నాగేంద్ర,శేఖర్ రెడ్డి, మంగలి గోపాల్, నామాల మౌలాలి, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామం నుండి 35 నుండి 40 దాకా విద్యార్థిని విద్యార్థులు నంద్యాల మాడల్ కళాశాలలకు వెళుతూ ఉంటారని దీన్ని దృష్టిలో పెట్టుకొని బస్సు ను ఏర్పాటు చేయడం జరిగిందని సాయిబాబా రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉదయం సాయంత్రం పూట గ్రామానికి బస్సు వచ్చేలా నంద్యాల ఆర్టీసీ డిపో మేనేజరు ఏర్పాటు చేశారని పరిస్థితులను బట్టి బస్సు టిప్పులను పెంచుతామని డిపో మేనేజర్ హామీ ఇచ్చారని సాయిబాబా రెడ్డి వివరించారు

## గాజులపల్లెలో సామూహిక సీమంతాలు..

## అక్షరాభ్యాసాలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1లో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలోని 10 అంగన్వాడీ కేంద్రాల టీచర్ల ఆధ్వర్యంలో 5 ,7 నెలల గర్భిణీ స్త్రీలకు సీమంతాలతో పాటు, 3 సంవత్సరాల లోపు చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తుందన్నారు. మూడు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలన్నారు. గర్భిణీలు ఆరోగ్యావంతమైన బిడ్డకు జన్మనిచ్చేందుకు సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని, గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్వాడి కేంద్రాల టీచర్లు, సచివాలయ సిబ్బంది, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు

# మన ఆరోగ్యం కొరకే యోగా...





### జూన్ 17న 5 వేల మందితో యోగా...

### కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు...

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** యోగ కార్యక్రమం మన ఆరోగ్య కోసమేనని దీనిని అందరూ అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ప్రజలను కోరారు. గురువారం ఉదయం కర్నూలు పట్టణములో పర్యాటక ప్రదేశము మరియు చారిత్రాత్మక కట్టడమైన కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టిన యోగ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... మే 21 నుండి జూన్ 21 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగా పర్యాటక ప్రదేశమైన కొండారెడ్డి బురుజు వద్ద ఈరోజు యోగ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. యోగ మన ఆరోగ్యం కోసమేనని యోగా చేయడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. యోగ కార్యక్రమాలలో పాలుపంచుకునే వారి సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే ఎక్కువగా చేయగలిగామని తెలిపారు. ఈనెల 17వ తారీఖున అవుట్డోర్ స్టేడియంలో జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్మికుల తో మరియు స్థానికులతో కలిసి 5,000 మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నా మని దానిని కూడా ఈ రోజు లాగా విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... జిల్లాలో అనేక యోగ కార్యక్రమాలు ఇంతవరకు నిర్వహించుకున్నామని, ఈ నెల 21వ తారీకు న జరుగు యోగ కార్యక్రమంలో పాల్గొనే దానికి కర్నూలు జిల్లా నుండి 10 లక్షల 70 వేల మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగా పర్యాటక ప్రదేశాలైన మంత్రాలయం పుణ్యక్షేత్రం , ఓర్వకల్లు రాక్ గార్డెన్స్ , జగన్నాథ గట్టు , కొండారెడ్డి బురుజు మొదలగు ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకుని యోగాతో పాటు టూరిజమును కూడా అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్సిసి క్యాడెక్స్ ను యోగాలో భాగస్వాములను చేసి మమ్ములను ఉత్సాహపరిచినందుకు ధన్యవాదాలు తెలుపుతూ భారత్ మాతాకీ జై , ఆంధ్ర ప్రదేశ్ కి జై అనే నినాదాలను సభికులతో పలికించారు. జిల్లా టూరిజం అధికారి యోగా కార్యక్రమాల ఇన్చార్జి విజయ మాట్లాడుతూ జిల్లాల్లో జరిగే ప్రతి యోగా కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇందులో సహకరించిన అందరికీ, పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో యోగ





కార్యక్రమాల లో పాలు పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కార్పొరేటర్ కైప పద్మ లతారెడ్డి తెలిపారు. మొట్టమొదట జ్యోతి ప్రజ్వలన గావించి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సీఈఓ జడ్పీ, సీఈవో సెట్కూర్, టూరిజం అధికారి, మెప్మా పీడీ తదితరులు పాల్గొన్నారు. ఆయుష్ డాక్టర్ ప్రసాద్ యోగ విన్యాసాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. జిల్లా యోగా అసోసియేషన్ చిన్నారులు అడ్వాన్స్ యోగా , ఆర్టిస్టిక్ పెయిర్ యోగా ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, డిఎస్ఓ రాజా రఘువీర్, డిఎస్పి రాఘవేంద్ర ఆచారి, జిల్లా టూరిజం అధికారి విజయ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగ శివలీల, ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ , రాష్ట్ర యోగ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అవినాష్, ,జిల్లా ఆయుష్ అధికారులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ప్రసాద్, కార్పొరేటర్ లు కైప పద్మలతా రెడ్డి,నిలోఫర్, ఎన్ సిసి విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు.







## మోడల్ స్కూల్ లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం...

### ప్రిన్సిపాల్ లక్ష్మణరావు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాల నందు 7,8,9 ఇంటర్ లో మిగిలిన సీట్ల ప్రవేశాలకు నోటిఫికేషన్ ను విద్యాశాఖ విడుదల చేసిందని ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు రావు ఒక ప్రకటనలో తెలిపారు. 7,8,9, ఇంటర్ లో ప్రవేశ పొందాలని అనుకున్నవారు ఈ నెల 20 వ తేదీ లోపు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 7 వ తరగతి లో ఓసీ జనరల్ 2 , 8 వ తరగతిలో ఓసీ జనరల్ 1, 9 వ తరగతిలో ఎస్సీ జనరల్ 1, సీట్లు ఉన్నట్లు తెలిపారు.దరఖాస్తు చేసిన విద్యార్థులు అప్లికేషన్ ఫారం ను స్కూల్ నందు అందించాలన్నారు. సీట్ల కేటాయింపు కొరకు ఈ నెల 23 న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే 9492406058, 9502429106 నెంబర్లకు ఫోన్ చేయవచ్చన్నారు.

## విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ చేసిన టిడిపి నాయకులు.

**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండలంలో బిలకల గూడూరు ఎంపీ. యుపి. స్కూల్ నందు ప్రభుత్వం కిట్లు, మరియు పుస్తకాలు, బ్యాగులు పిల్లలకు గ్రామ టిడిపి నాయకులు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వారి ఉపాధ్యాయుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి,కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా స్కూలు విద్యార్థులకు ప్రతి ఒక్కరికి స్కూలు ప్రారంభం రోజునే పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థి తల్లిదండ్రులు నాయకులు ప్రజలు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బిలగల గూడూర్ మాజీ సర్పంచ్ ఎస్ ఏ రఫిక్, విద్య కమిటీ చైర్మన్ రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త షేక్ ఆజామ్, మరియు స్కూలు ఉపాధ్యాయులు ఈ కిట్లు పంపిణీ చేయడం జరిగింది.



# అంగన్వాడి కేంద్రాలలో అక్షరాభ్యాసం

**దొర్నిపాడు జూన్ 12 పల్లె వెలుగు న్యూస్** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ తెలిపారు, గురువారం దొర్నిపాడుమండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో మూడు సంవత్సరముల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు అనగా మూడు సంవత్సరాలు పూర్తి అయి నాలుగో సంవత్సరంలో అడుగుపెడుతున్న పిల్లలందరినీ ఒక చోట చేర్చి వారందరికీ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమెతెలిపారు, మూడు నుండి నాలుగు సంవత్సరాలు పూర్తయిన పిల్లలనుఅంగన్వాడి కేంద్రాలలో చేర్పించుకొనుటకు అక్షరాభ్యాసాన్ని పిల్లల చేత చేపిస్తున్నామనిఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పిల్లల తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యకు గురైతే, కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ఆ కుటుంబాన్ని పరామర్శించలేకపోవడం సిగ్గుచేటు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 12 ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు టౌన్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ఉప కార్యాలయం నందు నేడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందరరేగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ 27-04-2025 వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు చిప్పగిరి లక్ష్మీనారాయణను గుంతకల్లు చిప్పగిరి రోడ్డు మార్గము మధ్యన కిరాయి రౌడీలు కాపు కాచి,ప్రాణాలికబద్ధంగా కాంట్రాక్టర్ మాట్లాడుకొని టిప్పర్ తో గుద్ది, వేటకొడవళ్ళతో అతికిరాతకంగా నరికి చంపిన విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి తెలిసింది. నిన్నటి దినమున ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్నూలు జిల్లాకి విచ్చేసి, ప్రెస్ మీట్ పెట్టి అనంతరం, అనంతపూర్ జిల్లాకు గుత్తి మార్గాన వెళ్లి, గుత్తి నుండి చిప్పగిరి గ్రామానికి 50 కిలోమీటర్ల దూరంలో వెళ్లినప్పటికీ చిప్పగిరి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించలేకపోవడం ఆధిపత్య కులాలకు కొమ్ము కాస్తున్నారని నిరూపణ అయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ పార్టీలకి ఒకటే తెలియజేస్తున్న దళిత, గిరిజనులను మీ ఆధిపత్యం, సీట్లు కొరకు, జెండాలు మోపించుకొని కూలీలుగా చూస్తూ, ఓట్లు వేసే యంత్రాలుగా చేసుకొని, గొడవలకు, ఎస్సీ కేసులలకు ఉపయోగించుకొని కుర్చీలు దక్కించుకోవడం కాదు. మీ కొరకు భార్య పిల్లలను, కుటుంబాన్ని వదిలేసి రాత్రి పగలు పార్టీల కొరకు ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని చనిపోయిన,హత్యలకు గురైన మా కుటుంబాలకు అండదండ ఉండకుండా, ఆధిపత్య వర్గ కులాలుకు మాత్రమే అండదండ ఉంటూ, మానవత్వాన్ని మరిచిపోతున్నారని దుయ్య బట్టారు. ఇప్పటికైన దళిత, గిరిజన సోదరులారా ఏ రాజకీయ పార్టీలయితే దళిత గిరిజనుల పక్షాన అండగా ఉండి, దళిత గిరిజన కార్యకర్తలకు తోడునీడగా ఉంటున్న బహుజనుల కొరకు రాజ్యాధికారం తీసుకోవచ్చే సంఘాలు, పార్టీలు వైపు ఉండి, చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యతోనైన తెలుసుకోవాలని మాట్లాడి,చిప్పగిరి లక్ష్మీనారాయణ కుటుంబానికి ఎస్సీ ఎస్టీ హత్య నిరోధక చట్ట ప్రకారం కుటుంబంలో ఇద్దరికి ప్రభుత్వ ఉద్యోగాలు, ఆర్థిక సాయం,




ఐదు ఎకరాల పొలం,ఐదు సెంట్లు ఇంటి స్థలం ఆలూరులో ఇవ్వడంలో కూడా కర్నూలు జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి హత్యలకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం నుండి పరిహారం రాలేక పోతే సమగ్ర సమాచారాన్ని తెలుసుకొని బాధితులకు పరిహారం అందే విధంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం పోరాటం చేస్తుందని వారు మాట్లాడారు

## ప్రభుత్వం తల్లికి వందనంపై విద్యార్థులకు తల్లిదండ్రులకు క్లారిటీ ఇవ్వాలని ఎటువంటి ఆకాంక్షలు లేకుండా ప్రతి విద్యార్థికి పథకాన్ని అమలు చేయాలని

### విద్యార్థి యువజన సంఘాల డిమాండ్



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 12 స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని విద్యార్థి యువజన సంఘాల కార్యాలయం నందు పిఎస్వైఎఫ్ (ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య) రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి,తెలుగు రాష్ట్ర విద్యార్థి సమైక్య (టిఆర్ఎస్ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాజు,ఎన్ డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ లు ఈ సందరరేగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12వ తారీఖున పాఠశాలలు ప్రారంభమైతే ఈ రోజున ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల పేరుతో టీడీపీ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో చదివే 1 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు 15వేల రూపాయలను ఇస్తామని చెప్పి చెప్పడం జరిగింది హామీని నెరవేరుస్తామని ప్రకటనకు మాత్రమే పరిమితం కాకుండా నెరవేర్చాలని 15 వేల రూపాయలు కాకుండా 13 వేల రూపాయలను ప్రతి విద్యార్థికి చెల్లిస్తామని చెప్పి మరొక ప్రకటన చేయడం ఇది చాలా దారుణమైన విషయం తక్షణమే విద్యార్థి సంఘాలుగా వ్యతిరేకిస్తా ఉన్నాం చెప్పిన విధంగా ఇంటిలో ఎంత మంది చదువుతున్న అందరికీ 15000 రూపాయలు ఇవ్వాలని ఆకాంక్షలను తొలగించాలని వైట్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని దీనిపై క్లారిటీ ఇవ్వాలని తిరిగి జులై ఐదో తారీఖున తల్లుల ఖాతాలో అమౌంట్ ని క్రెడిట్ చేస్తామని చెప్పేసి సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారానికి తెరదించాలని వెంటనే అమౌంటును ప్రతి తల్లి ఖాతాలకు బదిలీ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామని లేని పక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని ఈ సందరరేగా తెలియజేశారు

# మున్సిపల్ కార్యాలయంలో సెలవు కోసం కంటతడి పెట్టిన మహిళా పోలీస్ రజని.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన రోజే మహిళా పోలీస్ రజిని కమిషనర్ చాంబర్ ఎదురుగా బయట కంటతడి పెట్టింది. వివరాలకు వెళితే మహిళా పోలీసు రజిని బొమ్మ సత్రంలో ఉన్న 32 వ వార్డు సచివాలయంలో మహిళా పోలీస్ గా విధులు నిర్వహిస్తున్నది. మహిళా పోలీస్ రజినీకి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో సెలవు కావాలని ఏసీపీని కలవగా ఏసిపి ఒక్కరోజు మాత్రమే సెలవు మంజూరు చేశారని, అదనపు సెలవు మహిళా పోలీస్ రజని అడగగా ఏసీపి నిరాకరించడం జరిగిందని తెలిపింది. అదనముగా సెలవు కావాలని మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వద్ద మహిళా పోలీస్ రజిని వేచి ఉందరు. కమిషనర్ ను కలవడానికి ప్రయత్నించగా అక్కడ ఉన్న అటెండర్ మహిళా పోలీస్ రజిని కి కమిషనర్ ను కలవడానికి నిరాకరించి, కమిషనర్ ఈరోజే జాయిన్ అయ్యారు మీరు ఏదైనా ఉంటే ఏసీపీని కలవాలని తెలపగా మహిళా పోలీస్ రజని ఏసిపి ఒక్కరోజు సెలవు మంజూరు చేశారని, నాకు ఆరోగ్యం సరిగా లేదని నాకు అదనముగా రెండు, మూడు రోజులు సెలవు కావాలని కోరగా మున్సిపల్ కమిషనర్ ను కలవడానికి అటెండర్ నిరాకరించడంతో మహిళా పోలీస్ కంటతడి పెట్టడంతో పలువురు ఆశ్చర్యానికి గురై ముక్కున వేలు వేసుకున్నారు. మహిళా పోలీస్ విషయంపై అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ అటెండర్ మహిళా పోలీస్ రజనీకి సరిగా మెదడు పనిచేయడం లేదని రజిని డిఫరెంట్ క్యారెక్టర్ అని తోసిపుచ్చుతూ అక్కడ ఉన్న ప్రజలను కవరింగ్ చేస్తున్నాడు. మహిళా పోలీస్ రజనీకి డిఫరెంట్ క్యారెక్టర్ ఉంటే ప్రభుత్వం మహిళా పోలీస్ గా ఎలా ఎన్నుకుంటుందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ఒక మహిళా పోలీస్



కు సెలవు మంజూరు చేయడానికి మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఒకరి పైన ఒకరు చెప్పుకుంటూ మహిళా అని చూడకుండా సెలవు మంజూరు కోసం అధికారులు నిరాకరించడంతో మహిళా పోలీస్ బాధతో తట్టుకోలేక కంటతడి పెట్టింది. మహిళా పోలీస్ రజనీకి మున్సిపల్ అధికారులు సెలవు మంజూరు చేశారా లేదా అనే విషయం ఇంకా తెలియవలసి ఉంది.

## ప్రభుత్వం తల్లికి వందనంపై విద్యార్థులకు తల్లిదండ్రులకు క్లారిటీ ఇవ్వాలని ఎటువంటి ఆకాంక్షలు లేకుండా ప్రతి విద్యార్థికి పథకాన్ని అమలు చేయాలని




ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 12 ప్రొద్దుటూరులోని విద్యార్థి యువజన సంఘాల కార్యాలయం నందు అఖిల భారత విద్యార్థి సంఘం ఏ ఐ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12వ తారీఖున పాఠశాలలు ప్రారంభమైతే ఈ రోజున ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల పేరుతో టీడీపీ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో చదివే 1 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు 15వేల రూపాయలను ఇస్తామని చెప్పి చెప్పడం జరిగింది హామీని నెరవేరుస్తామని ప్రకటనకు మాత్రమే పరిమితం కాకుండా నెరవేర్చాలని 15 వేల రూపాయలు కాకుండా 13 వేల రూపాయలను ప్రతి విద్యార్థికి చెల్లిస్తామని చెప్పి మరొక ప్రకటన చేయడం ఇది చాలా దారుణమైన విషయం తక్షణమే విద్యార్థి సంఘాలుగా వ్యతిరేకిస్తా ఉన్నాం చెప్పిన విధంగా ఇంటిలో ఎంత మంది చదువుతున్న అందరికీ 15000 రూపాయలు ఇవ్వాలని ఆకాంక్షలను తొలగించాలని వైట్ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని దీనిపై క్లారిటీ ఇవ్వాలని తిరిగి జులై ఐదో తారీఖున తల్లుల ఖాతాలో అమౌంట్ ని క్రెడిట్ చేస్తామని చెప్పేసి సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారానికి తెరదించాలని వెంటనే అమౌంటును ప్రతి తల్లి ఖాతాలకు బదిలీ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామని లేని పక్షంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని ఈ సందరరేగా తెలియజేశారు



# సమస్యల ఒడిలో.. చదువుల బడి.

## అసౌకర్యాలతోనే పాఠశాలల పునఃప్రారంభం.. వెక్కిరిస్తున్న మౌలిక సదుపాయాలు.. కనీస వసతులు కరువు. భయం గుప్పెట్లో విద్యార్థులు.. పెచ్చులూడుతున్న భవనాలు..


మహానంది, పల్లె వెలుగు నెలన్నర రోజుల వేసవి సెలవులు పూర్తయ్యాయి. పాఠశాలల తలుపులు గురువారం నుంచి తెరుచుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు కొరవడి ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు క్షేత్రస్థాయిలో నెలకొన్నాయి. విద్యార్థులకు పాఠశాలలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయి.మహానంది మండలంలో పలు సర్కారు బడులు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయి. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ హైస్కూల్ తరగతి గదులు పెచ్చులూడి వర్షాలు పడిన సమయంలో కారుతున్న పరిస్థితి నెలకొంది. కొన్ని తరగతి గదులు కూడా శిథిలావస్థలో దర్శనమిస్తాయి.జిల్లా పరిషత్ పాఠశాలల



ప్రహరీల పనులు కూడా పూర్తి కాలేదు. అదేవిధంగా మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, ప్రహరీ గోడల నిర్మాణాలు ఇంకా ఎన్నేళ్లు గడిస్తే పూర్తవుతాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ప్రారంభించిన పనులు, వైసిపి ప్రభుత్వంలో ముందుకు సాగలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం గడుస్తున్నప్పటికీ అన్ని విభాగాల అధికారులు ఇంకా ద ృష్టి సారించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇదే పాఠశాలల్లో మొక్కల పెంపకాల కార్యక్రమాలకు ప్రధాన వేదికగా మారినప్పటికీ, అక్కడ నాటిన మొక్కలు చిగురించే లోపే, పశువులకు ఆహారంగా మారిపోతున్నాయి. దీనితోపాటు కొందరు ఆకతాయిలు రాత్రి సమయాల్లో పాఠశాలకు సమీపంలో మందుతో చిందులేస్తూ సిట్టింగ్లు వేస్తున్నారు. అలాగే గాజులపల్లి గ్రామంలోని ఉర్దూ ప్రైమరీ పాఠశాల భవనంలోని తరగతి గదుల్లో పై పెచ్చులు పడుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. అదేవిధంగా మండలంలోని గోపవరం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ముందు భాగంలో చెత్తాచెదారాలు పేరుకుపోవడంతో, అటుగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మహానంది గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారు 130 మంది విద్యార్థులు గత సంవత్సరం విద్య నభ్యసించి ఉన్నారు. ప్రస్తుత సంవత్సరం రెండు వందల మంది విద్యార్థులు చేరే విధంగా అధ్యాపకులు క ృషి చేసి ఉన్నారు. అయితే ఈ గిరిజన ఆశ్రమ పాఠశాలలో తరగతి గదులనే వసతి గదులుగా మార్చుకొని, సమయం గడుపుతున్నామని పాఠశాల అధ్యాపకులు విమర్శిస్తున్న పరిస్థితి నెలకొంది. తరగతులు జరుగుతున్న సమయంలో ఎవరైనా విద్యార్థి అస్వస్థకు గురైన ఆ తరగతి గదిలోని విశ్రాంతి తీసుకునే పరిస్థితి, ఉన్నందున తరగతుల్లోని మిగిలిన విద్యార్థుల చదువుకు భంగం కలుగుతుందని విద్యార్థులు ఉపాధ్యాయులు వాపోతున్నారు. సుమారు 15 సంవత్సరాల క్రితం ఈ ఆశ్రమ పాఠశాలలో డార్మెంటరీ హాల్ నిర్మించగా ఆ సమయంలోనే నాణ్యత లేక డార్మెంటరీని ఉపయోగించక పోవడంతో, ఆ డార్మెంటరీ శిథిలావస్థలో దర్శనమిస్తుంది. ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి, ప్రహరీ గోడల నిర్మాణాలు పూర్తి చేయించాలని, వసతి గదుల లేమి, అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణాలు పూర్తి చేయాలని పూర్తి చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



## విద్యార్థుల చేత పనులు





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత చెత్తను శుభ్రం చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. గురువారం మొదటి రోజు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చిన విద్యార్థుల చేత చీపురు పట్టి ఉడిపించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆ పాఠశాలకు పంపితే, పనులను చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాల యాజమాన్యం గతి తప్పింది. పని వారితో చేయించాల్సిన పనులను విద్యార్థుల చేత చేయిస్తున్నారు. వేసవి సెలవులు ముగిశాక పాఠశాల మళ్ళీ తెరుచుకోగానే, పాఠశాల గదులు దుమ్ము ధూళితో ఉండడంతో, విద్యార్థుల చేత పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## వేలంపాటల్లో పెరిగిన ఆదాయం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 12: బండి ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం నిర్వహించిన దేవాలయ భూములకు సంబంధించిన వేలంపాటల్లో ఆదాయం లభించిందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తెలిపారు. సింగవరం గ్రామంలోని వెంకటేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయాలకు సంబంధించి 41.0 6 ఎకరాల భూమిని ఏడాది నిమిత్తం వేలం వేశారు. ప్రస్తుతం 13 లక్షల ఏడు వేలకు వేలంపాట జరిగింది గత సంవత్సరం 12 లక్షల 97 వేల రూపాయల కు వేలంపాట నిర్వహించారు. దీనివల్ల పదివేల ఆదాయం లభించింది. ఓంకార సిద్దేశ్వర స్వామి కి సంబంధించిన 7.60 ఎకరాల భూమిని కవులు నిమిత్తం వేలం వేశారు. గత ఏడాది 2,15,000 వరకు వేలంపాట జరుగగా ఈ సంవత్సరం రెండు లక్షల 45 వేల వరకు వేలం జరిగింది. దీంతో 30 వేల రూపాయల వరకు ఆదాయం లభించింది. నారాయణపురం గ్రామంలోని ఆంజనేయ స్వామికి సంబంధించిన 18.82 ఎకరాల భూమికి వేలం పాట నిర్వహించారు. గత సంవత్సరం ఐదు లక్షల 46వేలకు వేలంపాట నిర్వహించగా ఈ సంవత్సరం ఐదు లక్షల 9600 రూపాయలకు వేలంపాట నిర్వహించారు దీనివల్ల 5000 రూపాయల ఆదాయం లభించింది. ఈ భూముల వేలం కార్యక్రమం పర్యవేక్షణ అధికారి గోపి కార్యనిర్వాహణాధికారి దేవస్థానముల నంద్యాల దేవస్థానం ఈవో నాగప్రసాద్ పోలీస్ సిబ్బంది సింగవరం, నారాయణపురం గ్రామ పెద్దలు రైతుల సమక్షంలో వేలం పాటలను నిర్వహించారు

## విమానం కూలిపోయిన ప్రదేశాన్ని పరిశీలించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్‌లో విమానం కూలిపోయిన ప్రమాద స్థలాన్ని సందర్శించారు. అక్కడ నెలకొన్న పరిస్థితులు, కళ్లారా చూసిన ద ృశ్యాలు తనను తీవ్రంగా కలచివేశాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఉండి సహాయక, పునరావాస కార్యక్రమాలను తాను నిశితంగా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "అహ్మదాబాద్‌లోని ప్రమాద స్థలాన్ని ఇప్పుడే సందర్శించాను. అక్కడ నేను చూసినవి నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి. నేను ప్రస్తుతం ఘటనా స్థలంలోనే ఉన్నాను" అని మంత్రి తన పోస్టులో పేర్కొన్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ), ఎయిర్ ఇండియా, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్) బ ృందాలతో పాటు స్థానిక పరిపాలనా యంత్రాంగం అహోరాత్రులు శ్రమిస్తున్నాయని మంత్రి వివరించారు. ఈ విషాద సమయంలో బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా నిలవడానికి తమ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రామ్మోహన్ నాయుడు భరోసా ఇచ్చారు. "ఈ కష్టకాలంలో బాధితులకు, వారి కుటుంబాలకు అండగా నిలవడానికి మేం చేయగలిగినదంతా చేస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.

# “కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా నంద్యాలలో విజయోత్సవ సంబరాలు.”







నంద్యాల జూన్ 12 . పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అపూర్వ మద్దతుతో అఖండ మెజారిటీ సాధించి ఏర్పడిన కూటమి ప్రభుత్వం, నేటితో తొలి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకుంది. గతంలో జరిగిన అరాచక పాలనకు ముగింపు పలుకుతూ, అవినీతి వ్యవస్థ ను రూపుమాపుతూ, ఆర్థిక పతనాన్ని అధిగమించి, పరిపాలనా వ్యవస్థలను గాడిలో పెట్టే దిశగా ‘సుపరిపాలన %--% స్వరా?ంధ్రప్రదేశ్’ లక్ష్యంతో ముందుకు సాగుతున్న చంద్రన్న ప్రభుత్వం మొదటి సంవత్సర చారిత్రాత్మక విజయానికి గుర్తుగా నంద్యాలలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు.

ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గంలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి, విజయోత్సవ సంబారాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి , మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి , మార్కెట్ డైరెక్టర్ తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , ఏవిఆర్ ప్రసాద్ , దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, జనసేన నాయకులు పిడతల సుధాకర్, రవి,మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, వైస్ చైర్మన్ దీయ్యాల రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు



కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) ప్రతినిధి:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు, మంత్రి వర్యులు బి.సి.జనార్ధన రెడ్డి సూచన మేరకు మూలే రామేశ్వర రెడ్డి మరియు నంద్యాల రామేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన “సుపరిపాలన - స్వర? ఆంధ్ర” కార్యక్రమం.. 2024 వ సంవత్సరం లో జరిగిన ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ ప్రజల చే ఎన్నుకోబడిన “కూటమి ప్రభుత్వం” సంవత్సర కాలం పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా కొలిమిగుండ్ల మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు, సైకో పరిపాలన ను పార ద్రోలి న ప్రజలకు మన చంద్రన్న, పవన్ కళ్యాణ్ మరియు బీజేపీ సారథ్యంలో మంచి పాలన అందించే కృత నిశ్చయంతో ముందుకు సాగుచు న్నారని అధి నేతల్ని కొనియాడారు,మన జనంలోని నాయకుడు బీ.సీ.జనార్ధన రెడ్డి కొలిమిగుండ్ల మండలం అభివృద్ధి కోసం ఒక చక్కటి ప్రణాళిక రూపొందించుకొని ముందు కు సాగుచున్నారని, అందుకు మనమందరం సమిష్టి గా ఆయన వెన్నంటి ఉండి అభివృద్ధి పనులు చేయించుకోవాల్సిన అవశ్య కతను నొక్కి వక్కానించినారు.. పాల్గొన్నవారు : ఎం. వి. శివరామి రెడ్డి, %రా%. జయలక్ష్మి రెడ్డి, ఎం. వి. రమణమ్మ, %ణ%.చంద్ర శేఖర్ రెడ్డి, టైలర్ రాముడు, %+%.నారాయణ రెడ్డి, చల్లా పుల్లయ్య, నరసింహా రెడ్డి మొదలగు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది, నంద్యాల మార్కెట్ యార్డు నూతన కార్యవర్గ సభ్యులు రైతులకు అండగా ఉండాలి’







### -రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ . నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు ప్రమాణ స్వీకారం.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో చైర్మన్ గా గుంటుపల్లి హరిబాబు మరియు వైస్ చైర్మన్ గా రంగ ప్రసాద్ , డైరెక్టర్లుగా స్వామి నాయక్ , అజ్మీర్ , నూర్ భాషా , నాగ కుమార్ , ప్రమీల , విజయ గౌరీ , అనసూయ , నాగలక్ష్మి , లీలావతి , నాగమ్మ , మదర్ సహేబ్ , పబ్బతి రవికుమార్ , సుమలత లు దైవ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి , మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి , మార్కెట్ డైరెక్టర్ తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , ఏవిఆర్ ప్రసాద్ , దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , జనసేన నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గుంటుపల్లి హరిబాబు కుటుంబం టిడిపి ఆవిర్భావం నుంచి టీడీపీ లోనే కొనసాగుతూ పార్టీ కోసం అహర్నిశలు వారు చేసిన కృషికి తగిన ఫలితం దక్కిందన్నారు . హరిబాబు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసి రైతుల సమస్యలు పరిష్కరం కొరకు ఎన్నో పోరాటాలు చేశారన్నారు , రైతు కుటుంబంలో పుట్టడంతో పాటు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్లి వారి సమస్యలను పరిష్కరించేలా నిత్యం కృషి చేశారన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తన బాధ్యత మరింత పెరిగిందని నంద్యాల ప్రాంత రైతులకు నిత్యం తోడుగా ఉండలాని ఈ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు నంద్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి పాలనలో జరగని అభివృద్ధి ఈ సంవత్సరకాలంలోనే జరిగిందన్నారు . నంద్యాలలో రోడ్లు కాలువల నిర్మాణం, మంచినీటి ట్యాంకులు లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నంద్యాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని అదే విధంగా సభకు హాజరైన ప్రతినిధుల ద్వార వచ్చిన వినతులను పరిగణలోకి తీసుకొని వాటిని పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ వారికీ హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి నాయకులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జాగృతి వారపత్రికచే పోస్ట్‌మ్యాన్‌లకు ఘన సన్మానం






నంద్యాల ప్రతినిధి. జూన్ 12 . (పల్లె వెలుగు ):నంద్యాల మారుమూల ప్రాంతాలకు సైతం నిరంతరం తపాలా సేవలు అందిస్తూ సమాచార వారధు లుగా నిలుస్తున్న పోస్ట్‌మ్యాన్‌లను నంద్యాలలోని జాగృతి వారపత్రిక తమ శాఖ తరపున ఘనంగా సత్కరించింది. ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, సేవా భారతి నంద్యాల కర్నూలు జిల్లాల సంఘటనా కార్యదర్శి శ్రీ నీలకంఠం ప్రధాన వక్తగా మాట్లాడుతూ, భారత సైన్యం తర్వాత, వాహన సదుపాయం లేని మారుమూల ప్రాంతాలకు కూడా వార్తలు, ఉత్తర ప్రత్యుత్తరాలతో పాటు ఎన్నో కీలక సేవలను భారతీయ తపాలా వ్యవస్థ అందిస్తోందని కొనియాడారు. జాగృతి వారపత్రికను ఇంటింటికీ చేరవేయడంలో డాక్ సేవకుల కృషి అభినందనీయమని ఆయన ప్రశంసించారు. దేశద్రోహ శక్తులు కనుమరుగై, సరిహద్దు రాష్ట్రాలు ప్రశాంతంగా ఉండటానికి ప్రతి భారతీయుడు జాతీయ భావాలతో నిండటమే కారణమని, ఈ విషయంలో జాగృతి పత్రిక చేస్తున్న కృషి ఎంతో గొప్పదని, భవిష్యత్తులో జాగృతిని ప్రతి గడపకు చేర్చాలని పిలుపునిచ్చారు. పోస్ట్‌మాస్టర్ ఖాసీం వలి మాట్లాడుతూ, తాను జాగృతి పత్రికను చదివానని, జాతీయ భావాలను, సంస్కృతి సంప్రదాయాలను అందులో చక్కగా తెలియజేస్తారని తెలిపారు. ముఖ్యంగా ‘ఆపరేషన్ సింధూర్’ వంటి సమయాల్లో వాస్తవ విషయాలను సమాజంలోకి తీసుకువెళ్లడంలో ఈ పత్రిక కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. తమ సిబ్బంది ఈ పత్రిక పంపిణీలో పాలు పంచుకోవడం, దానికి గుర్తింపుగా జాగృతి కార్యకర్తలు తమ సిబ్బందిని సన్మానించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. జాగృతి నగర ప్రముఖ్ చింతపల్లి వాసు మాట్లాడుతూ, 1922లో ప్రారంభమైన జాగృతి గత 77 సంవత్సరాలుగా జాతీయ భావ జాగరణలో పునీతమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ఆది నారాయణ , పోస్టుమాన్లు , శాఖ సిబ్బంది అలాగే నగరంలోని డాక్ సేవకులతో పాటు సంఘమిత్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిక్కా నరేంద్ర,కేశవ, శ్రీ కటకం నాగదీప్, జాగృతి జిల్లా ప్రముఖులు శ్రీనివాసులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# విశాఖ ఉక్కు ప్రైవేటు కరణ ఆపాలి .

### తొలగించిన 2500 మంది విశాఖ ఉక్కు కాంట్రాక్టు వర్కర్స్ ను విధుల్లోకి తీసుకోవాలని విశాఖ ఉక్కుకు సొంత గనులు ఏర్పాటు చేయాలని నంద్యాలలో ధర్నా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జే లలితమ్మ . ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి సుంకయ్య .




పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఏఐటీయూసీ జాతీయ సమితి పిలుపుమేరకు నంద్యాల సాయిబాబా నగర్ సర్కిల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంలో కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో ఉన్న సందర్భముగా వారందరినీ రాష్ట్ర ప్రభుత్వం, ఉక్కు ఫ్యాక్టరీ యాజమాన్యం, తొలగిస్తున్నటువంటి నేపథ్యంలో పరిశ్రమలోని కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న ఉద్యమానికి సంఘీభావంగా నంద్యాలలో ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు . అదేవిధంగా విశాఖ ఉక్కుకు సొంత గనులు ఏర్పాటు చేయాలని అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు వారికి అమ్మే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు . రాష్ట్రంలో ఉన్న విశాఖ ఉక్కు మన రాష్ట్ర ప్రజలకు గుండెకాయ లాంటిది ఆ పరిశ్రమను నిలుపుకోవడానికి గతంలో వామపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు రాజీనామాలు చేసి ఆ పరిశ్రమను నిలుపుకోవడం జరిగిందని , అనేకమంది ప్రాణ త్యాగాలు కూడా చేయడం జరిగిందని ఆస్తులు కూడా పోగొట్టుకోవడం జరిగిందని తెలిపారు. అటువంటి పరిశ్రమను నేడు ప్రైవేట్ వారికి దారా దత్తం చేస్తే ఏఐటీయూసీగా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్, ఎఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాయకులు సుశీలమ్మ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# సుపరిపాలన వైపు అడుగులు

### -గత ప్రభుత్వ అరాచక పాలనతో రాష్ట్ర అధోగతి
### -సూపర్ సిక్స్ పథకాలు అమలే లక్ష్యంగా ముందుకు
### -ఏడాది పాలన లో మైనారిటీలకు మహర్దశ
### -కర్నూల్లో హైకోర్టు శాశ్వత ఏర్పాటుకు చర్యలు
#### -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి . జూన్ 12 . (పల్లె వెలుగు ):ఐదేళ్ల గత ప్రభుత్వ అరాచక పాలనలో రాష్ట్ర%శీ% అధోగతిపాలైందని, అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం నేతృత్వంలో సుపరిపాలనవైపు వేగంగా ముందుకు వెళ్లడం జరుగుతున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.గురువారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి ఒక ఏడాది పూర్తి అయిన సందర్భంగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు,పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు మంత్రి ఫరూక్ ను కలిసి పుష్ప గుచ్చాలతో అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలుచేసి క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలందరికీ అందేలా చేయడమే లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.మైనార్టీల సంక్షేమానికి రూ.5434 కోట్ల భారీ బడ్జెట్ కేటాయింపుతో మైనారిటీలకు మహర్దశ వైపు అడుగులు పడ్డాయని అన్నారు.గత ప్రభుత్వం నిలిపివేసిన సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయడం జరుగుతుందని అన్నారు.2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలన్నిటిని నిలిపివేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగి పునరుద్ధరించి కార్యాచరణ బద్ధంగా శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు నిలిపివేయబడిన గౌరవ వేతనాలకు సంబంధించి రూ.45 కోట్లు చెల్లింపులుతో పాటు పాస్టర్లకు కూడా పెండింగ్ వేతనాలకు రూ. 29. 56 కోట్లు చెల్లించడం జరిగిందని అన్నారు. ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏపీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ల ద్వారా మైనారిటీలకు స్వయం ఉపాధి కోసం రూ. 342.52 కోట్లు( రూ. 169.50 కోట్లు ప్రభుత్వ నిధులు,రూ.173.20 కోట్లు బ్యాంకు రుణం) రాయితీ రుణాల కోసం లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ఇమాములను ప్రభుత్వ ఖాజీలుగా నియమించడం, గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన వక్ఫ్ బోర్డు ను పునర్మించామని అన్నారు. కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవడంలో భాగంగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించడం కూడా జరిగిందన్నారు. మృతి చెందిన న్యాయ వాదుల కుటుంబాలకు రూ. 92 లక్షలు గ్రాంట్ ను పరిహారం రూపంలో చెల్లించడం జరిగిందన్నారు.జ్యుడీషియల్ ఆఫీసర్ల పదవీ విరమణ వయసు 60 నుంచి 61 సంవత్సరాలకు పెంచడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. న్యాయమిత్ర కింద జూనియర్ లాయర్లకు ఇచ్చే స్టైఫండ్ రూ 5000 నుండి రూ. 10000 కు పెంచామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, న్యాయశాఖ ప్రతిభా దేవి, వక్ఫ్ సర్వే కమిషనర్ షరీన్ బేగం, వక్ఫ్ సీఈఓ మహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ శేఖర్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ శుబ్లి, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# "స్వర్ణాంధ్రలో సుపరిపాలన మొదలైన రోజు"

### కొణిదెల పవన్ కళ్యాణ్ అనే నేను... అని ప్రమాణ స్వీకారం చేసిన రోజు – సంబరాలు జరుపుకున్న జనసైనికులు

**శిరివెళ్ళ: (పల్లె వెలుగు)** జనసేన పార్టీ సీనియర్ నాయకులు పఠాన్ ఇబ్రహీం ఖాన్ గారి ఆధ్వర్యంలో ఈరోజు సుపరిపాలనలో ఏడాది అయినా సందరరేగా మన అధినేత పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణస్వీకారం రోజు అయిన శుభ సందరరేగా ఈ కేక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శిరివెళ్ళ మండల జనసేన పార్టీ నాయకులు హాజరై కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈరోజు ఎందరో జనసైనికుల హ ృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు, ఐదు కోట్ల ఆంధ్రుల కల నిజమైన రోజు, ఈ పది సంవత్సరాల సుదీర పోరాటంలో, మానవ రూపంలో ఉన్న రాక్షసులను అధ: పాతాళానికి తొక్కి ప్రజా రాజ్యం నిర్మించిన రోజు అని తెలిపారు. అలానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కూటమి ప్రభుత్వాన్ని అటు అభివ ృద్ధి వైపు ఇటు సంక్షేమం వైపు విజయవంతంగా ముందుకు తీసుకుపో తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు గౌస్, పెసరాయి చాంద్ బాషా, తలారి పెద్ద బాలయ్య, కోటపాడు మాజీ సర్పంచ్ ఓబుళ కొండారెడ్డి, జిల్లెల జయసింహా రెడ్డి, జబీవుల్లా, సి మధు, పోల నాగరాజు శెట్టి, పఠాన్ షరీఫ్ ఖాన్, పఠాన్ మాలి ఖాన్, ముల్లా అక్బర్ బాషా,గౌండ వలి , బండ ఎద్దుల ఖాదర్, తేజ తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుపరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా తెలుగు తమ్ముళ్లు సంబరాలు.



**పల్లె వెలుగు దినపత్రిక** గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి నేటికీ సంవత్సరం పూర్తి చేసుకున్న సందరరేగా,ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు గడివేముల మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు అందరి సమక్షంలో భారీ కేకు కట్ చేసి సుపరిపాలన గురించి చర్చించడం జరిగింది, ఆంధ్రప్రదేశ్ గతంలో పరిపాలించిన నాయకులు ఉన్న సమయంలో అప్పుల్లో ఉన్న మన ఆంధ్రప్రదేశ్ ను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు తనదైన శైలిలో అభివ ృద్ధి సంక్షేమం అని రెండు కళ్ళు సమానంగా అభివ ృద్ధి బాటలో తీసుకు వెళుతు సుపరిపాలన అందించిన నారా చంద్రబాబు నాయుడు గారికి మన ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి కి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా సూపర్ సిక్స్ లో కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చేపట్టిన దీపం కనెక్షన్ మహిళలకు మూడు సిలిండర్లు ఉచితంగా ప్రవేశపెట్టి ఆంధ్రప్రదేశ్ ను ముందుకు తీసుకు వెళ్తున్న నాయకుడు ఒకే ఒక్క ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అనే పతకాన్ని కూడా నేడు ఆయన ఏడాది సుపరిపాలన సందరరేగా ఈరోజు తల్లికి వందనం అనే పథకం ప్రతిఒక్క విద్యార్థి తల్లుల ఖాతాలను నేడు జమ చేయబోతున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇచ్చిన మాట నిలబెట్టుకుని పరిపాలన సాగిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో ఏడాదిలో 204 ఎన్టీఆర్అన్నా క్యాంటీన్లు స్థాపించి నాలుగు కోట్ల ప్రజలకు పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ నిర్మించడం ఎంతో గర్వంగా ఉందని చెప్పుకోవచ్చు, సూపర్ సిక్స్ లో భాగంగా అవ్వ తాతలకు పెన్షన్ 3000 నుంచి 4000 రూపాయలు వికలాంగులకు 6000, మంచానికే పరిమిత అయిన వారికి 15000 వేల రూపాయలు ఇచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి ఒక ప్రత్యేక నిదర్శనంగా ఉందని చెప్పుకోవచ్చు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ త్వరగా రైతుల ఖాతాలలో జమ చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆగస్టు 15వ తేదీ మహిళలకు ఉచిత బస్సు అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు దేశం రమణారెడ్డి.బత్తుల సుభద్రమ్మ.ఒడ్డు లక్ష్మీదేవి,మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రమణారెడ్డి, దుబ్బ శ్రీనివాస్ రెడ్డి,రఫీక్,మరియు మండల గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు..

## ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు. సిపిఐ.

### కూటమి ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యేల అవినీతికి అడ్డుకట్ట వేయండి. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి . కూటమి ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** రాష్ట్రంలో ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మర్చిపోగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అదే దారిలో నడుస్తుందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ఎమ్మెల్యేల అవినీతికి అంతులేకుండా పోయిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు విమర్శించారు. ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార కూటమి ప్రభుత్వము కొలువైన ఏడాదిలో 142 హామీలను నెరవేర్చిందని గొప్పలు చెప్పుకుంటుందని ఇచ్చిన హామీలలో పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల మూడు సెంట్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తామని, రైతులకు పెట్టుబడి సహాయంగా 20 వేల రూపాయలు, మహిళల ఆర్థిక సహకారం ఉచిత బస్సు పథకం, యువతకు నిరుద్యోగ భ ృతి ఉద్యోగాల కల్పన, ఆటో కార్మికులకు ఆర్థిక సాయం లాంటి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచారని అన్నారు. కార్మికులకు పని గతంలో ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచడం, విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించడం, విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆపుతామని చెప్పి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న ఉక్కు కార్మికులను అణచవేసే ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. కడప ఉక్కు పరిశ్రమని ఏర్పాటు చేస్తామని హామీని నీరు గార్చడం లాంటి పనులు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రాయలసీమకు తలమానికరం అయినటువంటి సిద్దేశ్వర అలుగునిర్మాణం చేపట్టమంటే సాధ్యం కానివి బనకచర్ల ప్రాజెక్టు పూర్తిచేసి రాయలసీమ కు నీళ్లు ఇస్తామని మోస పూరిత హామీలను పక్కనపెట్టి పెండింగ్ ప్రాజెక్టుల పైన పనులు పూర్తిచేయాలని , రైతులను ప్రజలను మోసపుచ్చడం మానుకొని ఏడాది పాలనలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచాలని, రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల చిత్తశుద్ధితో పూర్తిచేయలని అన్నారు.

## ఉచిత పుస్తకాలు కిట్లను పంపిణీ చేసిన అధికారులు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 12:** వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు ప్రారంభమైన సందరరేగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో ఉచిత పుస్తకాలను విద్యాశాఖ అధికారులు గురువారం పంపిణీ చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష? విద్యార్థి మిత్ర పథకం ద్వారా విద్యార్థులకు కిట్లను అందజేసినట్లు మండల విద్యాశాఖ అధికారిని యశోద ఒక ప్రకటన తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ బ్యాగు బెల్టు షూ లతో కూడిన చెట్లను విద్యార్థులకు అందజేసినట్లు ఆమె తెలిపారు. బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధాన ఉపాధ్యాయురాలు నూర్జహాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లను అందజేశారు. ఈ సందరరేగా విద్యాశాఖ అధికారిని యశోద మాట్లాడుతూ విద్యార్థులకు తిట్లను త్వరగా అందజేయాలని పాఠశాల బయట ఉన్న విద్యార్థులను వాళ్ళ తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం పాఠశాలకు పంపిణీ చేసిన సత్వరమే అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు పాఠశాల పునః ప్రారంభం రోజున విద్యా కిట్లు అందుకోవడం పట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ లక్ష్యాన్ని పూర్తి చేయండి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల జూన్ 12 . పల్లె వెలుగు:** ఈ నెల 13వ తేదీన బెలుం గుహల్లో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది అందరూ సమష్టి క ృషి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ టెలి కానారేన్స్ నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ శుక్రవారం బెలుంగుహల్లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై యోగాసనాలలో పాల్గొని విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల ఆర్డీఓ, జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల స్థలాలలో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రదేశాలు నమోదు చేయడం జరిగిందన్నారు. సంబంధిత ప్రదేశాల్లో ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా ఏ విధంగా అయితే యోగ నిర్వహిస్తామో అదే విధంగా ఈ నెల 14వ తేదీన ఉ.7గం.ల నుండి ఉ.8.గం.ల వరకు డెమో నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని యోగ మాస్టర్ ట్రైనర్స్ కు అందజేసి యోగ కార్యక్రమంలో పాల్గొనే వారి కోసం గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేశ ప్రధాని దేశం మొత్తం మీద లక్ష ప్రదేశాల్లో యోగా చేయాలని సంకల్పించారని... అయితే మన రాష్ట్రంలోనే లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు చేసినట్లయితే రికార్డు స్థాయిలో నిర్వహించగలిగిన వారమవుతామని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రదేశాల్లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాల ఫోటోలను తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా హాజరు కావాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు ఏదో ఒక గ్రామం, మండలం, నియోజకవర్గ హెడ్ క్వాటర్స్ లో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేలా డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్, డిఎస్డిఓ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ కు సంబంధించి 8 లక్షల రిజిస్ట్రేషన్ లక్ష్యానికి గాను ఇప్పటివరకు 7.54 లక్షల రిజిస్ట్రేషన్ పూర్తయిందని పెండింగ్లో ఉన్న 46వేల రిజిస్ట్రేషన్ ప్రక్రియను గురువారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని డిఎల్డిఓలు, మున్సిపల్ కమీషనర్లు కలెక్టర్ ఆదేశించారు.అలాగే ఈ నెల 14, 21వ తేదీలలో జరిగే కార్యక్రమం గురించి స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించి ఆహ్వానించాలన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలు ప్రారంభం అయిన నేపథ్యంలో విద్యార్థిని, విద్యార్థులందరినీ యోగాంధ్ర యాప్ లో నమోదు చేసి వారికి శిక్షణ ఇచ్చి 14వ తేదీన యోగా కార్యాలయంలో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో కూడా యోగంద్ర కార్యక్రమం నిర్వహించేలా చూడాలన్నారు. అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో జరిగే అన్ని కార్యక్రమాల్లో అందరినీ ఉత్తేజ పరచి ఉత్సాహంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఈనెల 16వ తేదీ పదివేల మందితో యోగ నిర్వహణ.

### సోమవారం ఉదయం 10:30 గంటలకు పిజిఆర్ఎస్ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**పల్లె వెలుగు నంద్యాల.** యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ నంద్యాల పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పదివేల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్డీఓ, డిఎంహెచ్ఓ, డిఎస్డిఓ, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా అధికారులతో నిర్వహించిన టెలికానారేన్స్ లో కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది నుండి మొదలుకొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములై యోగా అభ్యాసాలు అవలంబించాలన్నారు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:30 గం.లకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# రుద్రవరంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**రుద్రవరం.జూన్12 పల్లె వెలుగు :** కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యం లో క ృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె ద్వార వికసిత క ృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం మండలంలోని రుద్రవరం, పెద్దకంబలూరు శ్రీరంగాపురం గ్రామాల్లో నిర్వహించారు. రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవెత్త, డా. వెంకటేశ్వర్లు మరియు కేవీకే శాస్త్రవెత్తలు డా. ధనలక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ డా. క ృష? మూర్తి పాల్గొని ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్ధత కార్యక్రమాలపై వివరించారు. ఇందులో భూసారా ఆధారిత ఎరువుల యాజమాన్యం మరియు ప్రస్తుతం పంటల్లో వేయాల్సిన ఎరువుల మోతాదును వివరించారు. ,మొక్కజొన్న, వరి పంటల్లో సస్యరక్షణ చర్యలైన విత్తన శుద్ధి, తెగుళ్ళు, పురుగు మందుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. భూసారాన్ని పెంచడానికి చేపట్టవలసిన సేంద్రియ పద్ధతులను వివరించడం జరిగింది. జీవామ ృతం వాడటం వల్ల ఎరువుల వాడకాన్ని తగ్గించడమే కాకుండా తెగుళ్ల బెడదను కూడా తగ్గించవచ్చు అలాగే వ్యవసాయ శాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఉద్యాన పంటల్లో అధిక దిగుబడులు పొందాలంటే మేలైన రకాల ఎంపిక అవసరం అన్నారు. ప్రస్తుతం చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, ఫహీమా తబస్సుమ్, అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ డివిజనల్ అధికారి హరిబాబు మరియు రైతు సేవా కేంద్రాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.






## నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు,

**జిల్లా వ్యాప్తంగా శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం.**

**శక్తి వాట్సాప్ నెంబర్ "79934 85111**

**పల్లె వెలుగు నంద్యాల.** జిల్లా ఎస్పీ ఆదేశాలతో గురువారం జిల్లాలోని కళాశాలలు, ప్రధాన జన సంచార ప్రదేశాలలో శక్తి యాప్ పై శక్తి టీం బ ృందాలు అవగాహన కల్పించారు. కళాశాలలో విద్యార్థులకు, రద్దీ ప్రదేశాలలో, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, షాపింగ్ కాంప్లెక్స్ ,ముఖ్యమైన ప్రదేశాలలో ముమ్మరంగా పర్యటిస్తూ మహిళలు, బాలికలకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. మహిళల భద్రత, రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఆవశ్యకత, దాని ద్వారా అందించే సేవలు, నిక్షిప్తం చెయ్యబడిన సమాచారం, రిజిస్ట్రేషన్ చేసుకొనే విధానం తదితర విషయాల గురించి విస్త ృతస్థాయిలో అవగాహన చేపట్టారు. శక్తి వాట్సాప్ నెంబర్ 79934 85111 గురించి అవగాహన తెలియజేశారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నెంబరుకు వీడియో కాల్ (లేదా) నార్మల్ కాల్ (లేదా) మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళతాయని, వెంటనే శక్తి బ ృందాలు స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం జరుగుతుందని అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్తున్నారు . ప్రతి ఒక్కరూ ఈ వాట్సాప్ నంబర్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.



## ఘనంగా అంగన్వాడీ బాలబాలికల పట్టభద్రుల దినోత్సవ కార్యక్రమం



**రుద్రవరం.జూన్12 పల్లె వెలుగు :** ముత్తలూరు గ్రామం లోని 1,2,3, సెంటర్ల నుంచి అంగన్వాడీ కేద్రం లో బాలవికాస శిక్షణా కార్యక్రమం ను ముగించుకుని ప్రాథమిక పాఠశాల కు ఉన్నతి సాధించిన బాలబాలికలకు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటల ద్వారా మనోవికాసం చెందిన దాదాపు 20 మంది విద్యార్థులకు స ృజనాత్మతను ఆవిష్కరిస్తూ అంగన్వాడీ టీచర్లు నూతన వరవడికి శ్రీకారం చుట్టారు.ఈ ఆనందకరమైన వేడుకను విద్యార్థుల తల్లిదండ్రులు తిలకిస్తూ ఎంతో సంతోషం చెందారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పాఠశాల పట్ల మక్కువ ఏర్పడుతుందని అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరమ్మ, సుగుణశ్రీ, రాజకుమారి, అంగన్వాడీ ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేయిట్,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలి

## టీ.ఎస్.జే.యూ (ఎన్.యూ.జే.ఐ) వినతి

## 50% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో.



**భూపాలపల్లి జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలోని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్ట్ ల పిల్లలకు 50%శాతం రాయితీ కల్పించాలని గురువారం టీ. ఎస్.జే.యూ.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(ఎన్.యూ.జే.ఇండియా) రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ ల ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రాజేందర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన డి.ఈ.ఓ రాజేందర్ జిల్లాలోని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో జర్నలిస్టు పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించేలా ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జర్నలిస్టుల ఆర్థిక సమస్యలు దృష్టిలో ఉంచుకొని ఫీజు రాయితీ కల్పించిందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ పక్షాన జిల్లా కలెక్టర్ కు,జిల్లా విద్యాశాఖ అధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీ.ఎస్.జే.యూ జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్,జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపా క రవి,బొచ్చు భూపాల్,మీడియా ఇంచార్జ్ కారుకూరి సతీష్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు మారపాక చంద్రమౌళి, జోడు ప్రదీప్,బొల్లపల్లి జగన్ తదితరులు వున్నారు.

# ప్రభుత్వం భూమిలేని,పేద దళిత కుటుంబాలకు స్థిర జీవనోపాధి కల్పించే లక్ష్యంతో భూమి కొనుగోలు పథకం :

## రెవెన్యూ అదనపు కలెక్టర్



**భూపాలపల్లి జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాషెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో భూమిలేని నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాల మహిళలకు 3 ఎకరాల వ్యవసాయ భూమిని వంద శాతం సబ్సిడీతో అందించడం కోసం గురువారం కొత్తపల్లి గోరి మండలంలోని జగ్గయ్యపేట, చెన్నపూర్ గ్రామాల్లో భూమి కొనుగోలు పథకములో భాగంగా వ్యవసాయ భూములను రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ .డి. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లక్ష్మి రాజయ్య క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం భూమిలేని, పేద దళిత కుటుంబాలకు స్థిర జీవనోపాధి కల్పించే లక్ష్యంతో భూమి కొనుగోలు పథకం కొనసాగుతోందని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి, పట్టాదారులుగా వారిపేరిట రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు సాగు చేయుటకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తామన్నారు.ఈ పథకం అమలుతో లబ్దిదారులు వ్యవసాయం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అవకాశం లభిస్తోందని అన్నారు. జిల్లాలో భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా ప్రభుత్వ నిబంధనల మేరకు కొనసాగుతోందని, ఎంపిక ప్రక్రియలో సమీక్ష, ధృవపత్రాల పరిశీలన, గ్రామస్థాయి సమావేశాల ద్వారా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సంకల్పించిన ఈ పథకం ద్వారా దళితుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## టీయుడబ్ల్యూజే, ఐజెయు అధ్యక్ష, కార్యదర్శులు: క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్...

**భూపాలపల్లి జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేద ప్రజలకు రక్తం అందించడం కోసం ఐటీ మాస్టర్ యాజమాని శంకర్ , తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు)జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐటి మాస్టర్ క్యాంపస్ లో ఈనేల 14 వ తారీకు శనివారం రోజున మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. 2011 వ సంవత్సరం నుండి ఐటీ మాస్టర్ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం చేపడుతున్న రక్తదాన కార్యక్రమానికి మా వంతుగా సపోర్ట్ చేస్తూ ఇంతమంచి కార్యక్రమాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఈ నిర?యం తీసుకుందని జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యాము తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం అన్ని మండలాల నుండి జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, స్టూడెంట్ ఆర్గనైజేషన్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




# నూతన విద్యా సంవత్సర ప్రారంభ దినోత్సవ వేడుకలు

## పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ



**భూపాలపల్లి జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలోని చిట్యాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నైన్ పాక ల యందు బడిబాటలో భాగంగా ఈరోజు నూతన విద్యా సంవత్సర ప్రారంభ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ అధ్యక్షతన పండగ వాతావరణం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ "మనం నిగ్రహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ఏదైనా వినగలిగి నిలబడ గలిగే సామర్థ్యమే విద్య" అని విద్య యొక్క ఆవశ్యకత గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరు బడి ఈడు పిల్లలు పాఠశాలలో విధిగా చేర్పించే బాధ్యతను ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వహించాలని వారికి గుణాత్మకమైన విద్యను అందించి విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడే విధంగా కృషి చేయాల్సిందిగా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు పుష్పగుచ్చాలతో వారు స్వాగతం పలికారు. విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు అందజేశారు ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతి గదులలో ఎల్ఈడి టీవీలను ప్రారంభోత్సవం చేశారు ఈ విద్యా సంవత్సరం నుంచి సాంకేతికతతో కూడిన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిందిగా వారు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ద్వారా విద్యా బోధన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగముతో జరుగుతున్నదని, ఉచితంగా ప్రతి విద్యార్థులకు ఉన్నత విద్యార్హతతో కూడిన సుశిక్షితులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తూ, ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు రుచికరమైన నాణ్యమైన మధ్యాహ్న భోజనము అల్పాహారము అందజేస్తున్నామని, ఆటల వలన విద్యార్థి శరీర ధారుఢ్యం పెంపొందించి మానసికంగా ఉల్లాసవంతుడవుతాడని అట్టి విద్యను కూడా అందిస్తున్నామని, వీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకొంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమన్వయకర్త సామల రమేష్, ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, మండల విద్యాశాఖ అధికారి కొడపాక రఘుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు విద్యావంతులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల పాఠశాలలు పునః ప్రారంభం

## యల్ రాములు ప్రిన్సిపాల్

**పల్లె వెలుగు/జహీరాబాద్ :** 2025-2026 విద్యా సంవత్సరము జూన్ 12 వ తేదీ నుండి గురుకుల పాఠశాలలు పునః ప్రారంభం అయ్యాయి అని విద్యార్థులు సకాలంలో పాఠశాలకు వచ్చి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మరియు తల్లిదండ్రులు కూడా మీ పిల్లలని తొందరగా పాఠశాలకు పంపగలరని గురుకుల పాఠశాల దిగ్వాల్ ఏ న్యాల్కల్ ప్రిన్సిపాల్ యల్ రాములు తెలియచేశారు.



# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులుగా గోనెల సమ్మన్నముదిరాజ్.



**కరీంనగర్ జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల సమ్మన్న ముదిరాజును తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ సత్యనారాయణ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు.ఈ సందర్భంగా గోనెల సమ్మన్న మాట్లాడుతు నాపై నమ్మకంతో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ సాంస్కృతిక సేన అధ్యక్షులుగా నియమించిన డాక్టర్ మానకొండూరు ఎమ్మెల్యే ,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ధన్యవాదాలు తెలియజేసినారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం...

## అందరి దృష్టి 'బ్లాక్ బాక్స్' పైనే!

అహ్మదాబాద్‌లో గురువారం పెను విషాదం చోటుచేసుకుంది. ఎయిర్ ఇండియాకు చెందిన విమానం కుప్పకూలిన ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 204 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది.

# విమాన ప్రమాద ఘటన పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు... మాఘాని నగర్ లోని వైద్య కళాశాల భవనం పై విమానం కూలిన ఘటనలో 242 మంది ప్రయాణికులు మృతి చెందడం తో పాటు, పలువురు వైద్య విద్యార్థులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు...మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్న ఆయన.. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు..

# డీలర్ల సమీక్ష సమావేశం నిర్వహించిన తాసిల్దార్



**సి బెలగల్ పల్లె వెలుగు జూన్ 12** రేషన్ షాపులకు ప్రభుత్వం సరఫరా చేసే సరుకులను ఇప్పటివరకు ఎండిఎం వాహనాల ద్వారా అందజేసే వారని , వాటి స్థానంలో జూన్ 1 నుంచి లబ్ధిదారులకు డీలర్లు మాత్రమే పంపిణీ చేయాలని, ఈ మేరకు ప్రభుత్వం నిర?యం తీసుకుంది కాబట్టి ప్రజా పంపిణీ సక్రమంగా అందించాలని సి బెలగల్ తాసిల్దార్ ఆదేశించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లకు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా ప్రతి నెల 1 నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు రేషన్ పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. అలాగే రేషన్ షాపుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. సరుకుల పంపిణీ విషయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని హితవు పలికారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, తద్వారా వారి డీలర్షిప్ రద్దవుతుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ పురుషోత్తముడు రెవెన్యూ సిబ్బంది డీలర్లు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వము ఏర్పడి ప్రజా నమ్మకానికి ఏడాది పూర్తి



**సి బెళగల్ పల్లె వెలుగు జూన్ 12** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ సుపరిపాలన అందుతుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారీ ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కేడీసీసీ చైర్మన్ విష?వర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశానుసారంగా గురువారం సి బెలగల్లోని ఎన్టీఆర్ పార్కులో పండగ వాతావరణం లో టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ముగ్గురు త్రిమూర్తులైన నరేంద్ర మోడీ పాలనలో దేశం, అత్యంత అందగ్యుడైన చంద్రబాబునాయుడు పాలనలో , ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్న జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతూ సుభిక్షంగా ఉందన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందని చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకుగాను ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని, వారిని అన్ని విధాలుగా ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ వ్యూహాలు రచిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ ఎంపీటీసీ ఈరన్న గౌడ్ చిన్న తిమ్మప్ప టిడిపి కార్యకర్తలు సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గూడూరు మండల నూతన తాసిల్దారుగా వెంకటేష్ నాయక్



**గూడూరు పల్లె వెలుగు జూన్ 12** గూడూరు మండల నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ నాయక్ గతంలో పనిచేసిన కే రామాంజనేయులు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వెంకటేష్ నాయకులు నియమించారు ఆయన బాధ్యతల స్వీకరించడంతో డిప్యూటీ తాసిల్దార్ ఆ రైలు విఆర్వోలు ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# బిల్లులు రాలేదని సర్కార్ బడికి తాళం వేసిన కాంట్రాక్టర్

## ఘటనా స్థలానికి చేరుకుని అధికారులతో మాట్లాడిన ఎస్సై నీరేష్

## డీఈవో హామీతో తాళం తీసిన కాంట్రాక్టర్

**వరంగల్ జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** పాఠశాల అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు రాలేదని ఓ కాంట్రాక్టర్ పాఠశాల ప్రారంభం రోజే తాళం వేసిన ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని ఆకునూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్పిహెచ్ఎస్ లో గత రెండు సంవత్సరాల క్రితం పాఠశాల అభివృద్ధికి మన ఊరి మన బడి నిధుల కింద నూతన డైనింగ్ హాల్, టైల్స్, ఎలక్ట్రిషన్ వర్క్ లు చేసిన బిల్లులు రూ. 8.50 లక్షలు రావాలని అనేకసార్లు జిల్లా స్థాయి అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ బిల్లులు మంజూరు చేయలేదని, అధికారుల నిర్లక్ష్యంతోనే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందని మాజీ ఎస్ఎంసీ చైర్మన్, కాంట్రాక్టర్ కోతి దాసు వాపోయాడు. ఈ విషయంపై గురువారం పాఠశాలలు పున:ప్రారంభం రోజు హై స్కూల్ కు తాళం వేశారు. ఈ సంఘటనపై చేర్యాల ఎస్సై పి. నీరేష్ పాఠశాలకు చేరుకొని ఆరా తీసి వెంటనే డీఈఓ, ఏసిపి లతో మాట్లాడించి సర్దు చెప్పడంతో తాళం తీశారు.



# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల మోతను నిలువరించండి..!

**టెక్స్ బుక్స్, యూనిఫామ్స్ దోపిడీని అరికట్టండి**

**విద్యార్థులకు కనీస సౌకర్యాలను కల్పించండి**

**ప్రతి పాఠశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులను నియమించాలి**

**మే నెలలో టీచర్ల చే విస్తృత ప్రచారం..**

**కానీ వారికి జీతాలు నిల్..**

**విద్యాశాఖ అధికారినికి మెమోరెడం సమర్పించిన సామాజిక సేవకులు కర్నె బాబురావు**

**మణుగూరు జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** సబ్ డివిజన్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలలో ఫీజుల దోపిడిని అరికట్టి, తల్లిదండ్రులకు విద్యా ర్థులకు న్యాయం చేయాలని, సామాజిక సేవకులుకర్నేబాబురావు గురువారం మండల విద్యాశాఖ అధికారినికి స్వర? జ్యోతి కి మెమోరెడం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సబ్ డివిజన్ లోకాయ కష్టం చేసే తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉజ్వలభవిష్యత్తునుఅందించేందుకు ప్రైవేటు పాఠశాలను ఆశ్రయిస్తే అక్కడ చదువుకునే రోజులు పోయి చదువు"కొనే"రోజులువచ్చాయన్నారు. బడి తలుపులు తీస్తున్న వేళ తల్లిదండ్రుల్లో ఫీజుల టెన్షన్ మొదలైం,ప్రైవేటు స్కూళ్ళు, కార్పొరేట్ విద్యాసంస్థలలో పుస్తకాలు, ఫీజులు చూస్తుంటే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. ఓ వైపు ప్రవేట్ విద్యాసంస్థలు ఫీజుల మోతతో వ్యవహరించడంతో పాటు,అడ్డదిడ్డంగాఫీజులుపెంచేస్తూ.. ఇష్టారాజ్యంగా పీజులను వసూళ్లు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదని మండిపడ్డారు. ఈ విషయం పై పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్నపాపానాపోలేదన్నారు. తోక పేర్లతో నిర్వహిస్తున్న పాఠశాలలలో పీజీల దోపిడీ యదేఛగా సాగుతున్నడంటం తో పాటు ఆ పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫాం పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న ఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయన్నారు. దీంతో తల్లిదండ్రులపై చదువుల భారం కొనసాగి చదువుకునే రోజులు పోయి చదువు కొనే రోజులు వచ్చాయన్నారు. ఎల్కేజీ నుంచే ఫీజుల బాదుడు భారీగా ఉంటుండడంతో తల్లిదండ్రులు ఏం చేయాలోతెలియకసతమత మవుతు,బడితలుపులు తెరిచేసమయానికి పిల్లలు చదువు కోసం వేలల్లో, లక్షల్లో సొమ్ములు చూసుకోవాల్సి పరిస్థితి దాపురించిందన్నారు. కనీసం ఫీజులు వాయిదా రూపంలో చెల్లించడానికి కూడా ససేమిరా అంటుంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని,. ఒక పేరున్న ప్రైవేట్ స్కూల్‌లో చదివించాలంటే ఆరు నుంచి పదో తరగతి వరకు తరగతిని బట్టి ఒక్కో విద్యార్థికి రూ.50 వేల నుంచి 80 వేల వరకు ఫీజుల రూపంలో అవుతుందని, దీనికి ట్రాన్స్‌పోర్టు ఫీజు అదనం గా ఉందన్నారు. ఖరీదైన పీజులకు తోడు తమ పాఠశాలలోనే స్కూల్ బుక్స్ యూనిఫామ్స్ కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి పెంచుతున్నారని, పిల్లవాడికి అంత ఖరీదైనబుక్స్ఏముం టాయనిప్రశ్నించారు. ప్రతి సంవత్సరం ఇలా ఫీజులుఇష్టారాజ్యంగాపెంచుకొంటూ పోతే ఎలా చదివించు కోవాలని ఓ మధ్య తరగతి కుటుంబం ఆవేదన చెందుతోందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న చదువుల భారం తగ్గించేందుకు గత ప్రభుత్వం కొంత ప్రయత్నం చేసి పేరెంట్స్ కమిటీ సభ్యులతోచర్చించి ఆరోగ్యకరమైన, హర్షనీయమైన ఫీజుల విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రయత్నిస్తే సఫలం కాలేదన్నారు. ప్రైవేటు స్కూల్స్ యజమాన్యాలు ప్రభుత్వ చర్యలు అమలు చేయనీయలేదని, పేరెంట్స్ కూడా ప్రైవేటు స్కూల్స్ మాయలో పడిపోతున్నారని, ఇంగ్లీషు మీడియం పేరుతో సరైన విద్యార్హతలు లేని ట్యూటర్లతో బోధన చేస్తున్నప్పటికీ అక్కడ ఏదో చేప్పేస్తారు అనే అపోహతో అధిక ఫీజులు చెల్లించి మరీ ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో చేర్పించి అప్పులు పాలవుతున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అధిక పీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు చర్చలు జరిపి అందరికీ ఆమోద యోగ్యమైన ఫీజులునిర?యించాలనిసూచించారు. అలాగే మే నెలలో కూడా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు, అధ్యాపకులను ప్రచారం కోసం వాడుకునే వారు కనీసం ఉపాధ్యాయులకు మే నెల జీతాలు ఎందుకు చెల్లించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికా రులు అధిక పీజులను వసూలు చేసే ప్రైవేట్ విద్యాసంస్థలను కట్టడి చేసే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు.లేనిచో జిల్లా విద్యాశాఖఅధికారులకు,విద్యాశాఖ మంత్రికి సమగ్ర వివరాలతో ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని కొరతమని బాబురావు తెలిపారు.



# లింగ నిర్ధారణ పరీక్ష చేయడం చట్టరీత్యా నేరం

## జిల్లా అధికారి డాక్టర్ మధుసూదన్




**భూపాలపల్లి జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** లింగ నిర్ధారణ పరీక్ష చేయడం చట్టరీత్యా నేరమని పరీక్ష చేయించిన వారు, చేసిన వారు, ప్రోత్సహించిన వారు శిక్షార్హులు అవుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 14 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో ఐదు ప్రభుత్వాధీనంలో 9 ప్రైవేట్ సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై ద ృష్టి పెట్టాలన్నారు.పరీక్షలు చేయకూడదని లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని,అలా చేసిన చేయించి ప్రోత్సహించిన వారికి మూడేళ్లు జైలు శిక్షతోపాటు 50 వేల జరిమానా విధిస్తారని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 944058698 2, నంబరుకు లేదా 630 323 9891 నంబరుకు వాట్సఅప్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, గైనకాలజిస్టు డాక్టర్ కవిత, పీడియాట్రిషన్ డాక్టర్ సురేందర్,డెమో శ్రీదేవి,సోషల్ వర్కు ర్లు మొదలగు వారు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్



**భూపాలపల్లి జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ 12-06-2025 డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్. వర్షాకాలం మొదలైన ద ృష్ట్యా వివిధ రకాల క్రిమి కీటకాల నుండి వచ్చేటువంటి జబ్బులు, మరియు అంటువ్యాధులు సోకకుండా ప్రజలు పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, దోమలు కుట్టకుండా, పుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రతీ పి హెచ్ సి, ఉప కేంద్రాలలో రాపిడ్ రెస్పాన్స్ టీం ను ఏర్పాటు చేయాలని, యాక్షన్ ప్లాన్ సబ్మిట్ చేయాలని ఆదేశించారు. ప్రతి యొక్క గర్భిణీ స్త్రీ వివరాలు డెలివరీ డేట్ నమోదు చేయాలన్నారు.పి.హెచ్.సి లో అన్ని కంప్లీట్ ప్రొఫైల్ కలిగి ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్క క్షయ వ్యాధిగ్రస్తునికి న్యూట్రిషన్ కిట్ విధిగా అందించాలని ఆదేశించారు.ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు.ఆశాలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.పిఓలు విధిగా పీహెచ్సీలు మరియు సబ్ సెంటర్ లను విజిట్ చేయాలి అన్నారు, మెడికల్ క్యాంపులు కండక్ట్ చేసి ట్రీట్మెంట్,అందించాలన్నారు.జ్వరముతో బాధపడువారి రక్త నమూనాలను సేకరించి మలేరియా, డెంగ్యూ పరీక్ష చేయాలని సూచించారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించి తగు ట్రీట్మెంట్ అందించాలన్నారు. ఎన్ సి డి క్యాంపులు నిర్వహించాలన్నారు.అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల యొక్క పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ లో నమోదు అయి ఉండాలని ఆదేశించినారు.ఈ కార్యక్రమములో డాక్టర్ శ్రీదేవి,పిఓ లు ఉమాదేవి, ప్రమోద్ కుమార్, సందీప్, మెడికల్ అధికారులు డెమో శ్రీదేవి, సూపర్వైజర్లు, సపోర్టింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# భూమాత రైతు సంక్షేమ సంఘం

## ములుగు జిల్లా ఉపాధ్యక్షులుగా కాడపాక శ్యామ్



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 12 (పల్లె వెలుగు న్యూస్ )** వెంకటాపూర్ (రామప్ప) ఉద్యమకారునిగా ప్రజల సమస్యలను ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్తూ, ప్రజా సమస్యల కోసం క ృషి చేస్తున్న నాకు , లిభూమాత రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ సమ్మయ్య యాదవ్ లి, అన్నం పెట్టే రైతన్నకు అండగా వుండి, రైతన్న సమస్యలు పరిష్కరానికి, భూమాత రైతు సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు ములుగు జిల్లా అధ్యక్షులు బందారి ప్రశాంత్ . నియామక పత్రం ఇవ్వడం జరిగింది, ములుగు జిల్లా భూమాత రైతు సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాడపాక శ్యామ్ మాట్లాడుతూ ధరణితో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని రైతాంగానికి అండగా ఉంటూ భూమాత రైతు సంక్షేమ సంఘం తరఫున వారధిగా పనిచేస్తానని నాకు ఇచ్చిన ఈ బాధ్యతను రైతుల సమస్యలు క ృషి చేస్తానని, నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన , రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సమ్మయ్య యాదవ్ జిల్లా అధ్యక్షులు బందారి ప్రశాంత్ కి సహకరించిన ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలియజేశారు.

# జీవితాన్ని నరకం చేయగల మూడు విషయాలు!



**అనంతపురం జూన్ 12 పల్లె వెలుగు** శ్రీమద్ భగవద్గీత సనాతన ధర్మానికి సంబంధించిన అత్యంత పవిత్రమైన గ్రంథం. ఇందులో శ్రీక ృష?డు ధర్మం, కర్మ, ప్రేమ, మోక్షం, న్యాయం గురించి అనేక విషయాలు చెప్పాడు. మహాభారత యుద్ధ భూమిలో శ్రీక ృష?డు అర్జునుడికి ఇచ్చిన జ్ఞానాన్ని మనం గీతా ఉపదేశం లేదా గీతా జ్ఞాన్ అని పిలుస్తారు. గీతలో సంపూర? జీవితానికి సంబంధించిన తత్వశాస్త్రం. దీనిని అనుసరించే వ్యక్తి అన్ని సమస్యల నుంచి విముక్తి పొంది సుఖకరమైన జీవితాన్ని గడుపుతాడని చెబుతారు ఆధ్యాత్మిక వేత్తలు. గీతలో శ్రీక ృష?డు మూడు నరకాల గురించి చెప్పాడు. ఇది జీవితకాలంలో దర్శనం ఇచ్చే నరకం. కాబట్టి మీరు సుఖకరమైన జీవితాన్ని గడపాలనుకుంటే, ఈ మూడు నరకాలకు దూరంగా ఉండండి. ఆ మూడు నరకాలు ఏమిటో తెలుసుకుందాం-

త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః?

కామః క్రోధస్తథా లోభస్తస్మాదేతత్త్రయం త్యజేత??

భగవద్గీత, అధ్యాయం 16, శ్లోకం 21?? శ్రీకృష?ని ప్రకారం, కామం, క్రోధం, లోభం అనేవి ఆత్మను పూర్తిగా నాశనం చేసే మూడు నరకాలు. గీతలో స్వర్గం - నరకం రెండింటి గురించి చెప్పారు. కామం, క్రోధం , లోభం వంటి చెడు లక్షణాలను అనుసరించే వారికి నరకం తలుపులు తెరుచుకుంటాయి. అందుకే క ృష?డు వాటికి దూరంగా ఉండమని సలహా ఇచ్చాడు. ఆ మూడింటి నుంచి విముక్తి పొందడానికి ఉపదేశం ఇచ్చాడు

**కామం లేదా వాంఛ** ఏదైనా అతి కోరిక జీవితంలో ఎప్పుడూ మంచిది కాదు. ఇది మనిషిని నశ్వరమైన , సత్యానికి దూరంగా ఉన్న భౌతిక ప్రపంచం నుంచి బంధిస్తుంది. కామం లేదా వాంఛ ప్రభావంలో వ్యక్తి స్థూలమైన వాటి నుంచి పారిపోతాడు. కళ్ళు తెరిచుకున్నప్పుడు, మరణం సమీపించినప్పుడు తన జీవితమంతా కామం లేదా వాంఛలో వ ృధా చేశానని అర్థం చేసుకుంటాడు. దీనికి రావణుడే ఉదాహరణ. ఓ స్త్రీపై మోహంతో తనను తాను నాశనం చేసుకున్నాడు.

**క్రోధం** కోపం, క్రోధం లేదా దూకుడు వ్యక్తి ఆలోచించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. కోపంతో, వ్యక్తి ఎప్పుడూ సరైన నిర?యం తీసుకోలేడు. అలాగే కోపం ప్రియమైన వారిని కూడా దూరం చేస్తుంది.

**లోభం లేదా దురాశ** మనిషిలో లోభం లేదా దురాశ స్వభావం వల్ల ఎప్పుడూ మేలు జరగదు. కర్మ తప్పించుకోవడం సాధ్య కాదు. ప్రక ృతి బోధించేది కూడా లోభం, దురాశకు దూరంగా ఉండమనే..అందుకే అన్నీ ప్రసాదిస్తుంది. సూర్యుడు కాంతిని ఇస్తాడు, నదులు నీటిని ఇస్తాయి. చెట్లు పండ్లు, ఆహారం గాలిని ఇస్తాయి. ఇదే నియమం మనుషులకు కూడా వర్తిస్తుంది. లోభంతో, వ్యక్తి దొంగతనం, మోసం, దోపిడీ, పక్షులు , జంతువులను దోపిడీ చేయడం, హత్య వంటి అనేక పనులు చేస్తాడు, దీనివల్ల అతని పాప కర్మలు పెరుగుతాయి నరకానికి మార్గం సుగమం అవుతుంది.

# విద్య హక్కు చట్టం ప్రకారం 25% సీట్లు కేటాయించాలి.

## మంచిర్యాల జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్.



**మంచిర్యాల బ్యూరోబీ జూన్ 12, పల్లె వెలుగు** మంచిర్యాల మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలు చేసి 25% సీట్లు కేటాయించాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ( %ఎఖఎ% ) రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ.... మంచిర్యాల మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం ప్రకారం 25% సీట్లు ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ వికలాంగ పేద విద్యార్థులకు కేటాయించాలని అన్నారు, ప్రైవేటు విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన విద్య హక్కును కాలరాసున్నాయని తెలిపారు. విద్యాశాఖ అధికారుల అలసత్వంతోనే ప్రైవేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యా హక్కు చట్టం అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# భూ సమస్యల పరిష్కారం కొరకే దరఖాస్తుల స్వీకరణ



**భూపాలపల్లి జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** భూ సమస్యల పరిష్కారం కొరకే దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని భూపాలపల్లి తహసిల్దార్ వి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారం, దూదేకులపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి కార్యక్రమంలో భాగంగా రైతుల భూమి సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అంజలి రెడ్డి, ఆర్ ఐ లు రామస్వామి, హజారుద్దీన్, సర్వేయర్ శ్రీనివాసరావు జూనియర్ అసిస్టెంట్ లు రాజ్యలక్ష్మి, రజిత, రాజు తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్ నగరవాసులను గురువారం రాత్రి భారీ వర్షం ముంచెత్తింది. ఏమాత్రం ఊహించని విధంగా ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన నగరంపై విరుచుకుపడటంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ ఆకస్మిక వర్షం కారణంగా నగర జీవనం స్తంభించిపోయింది. నగరంలోని హయత్‌నగర్, ఉప్పల్, కోఠి, తార్నాక, సికింద్రాబాద్ వంటి తూర్పు, మధ్య ప్రాంతాలతో పాటు బంజారాహిల్స్, అమీర్‌పేట, సనత్ నగర్ వంటి పశ్చిమ ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఈ కుండపోత వాన ధాటికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. అనేక రహదారులపై పెద్ద ఎత్తున వరద నీరు చేరడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా కార్యాలయాల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే సమయం కావడంతో పలు ప్రధాన కూడళ్లలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై నిలిచిన నీటిలో వాహనాలు మొరాయించడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా, నైరుతి రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా చురుగ్గా కదులుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రానున్న ఐదు రోజుల పాటు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వారు వెల్లడించారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో గురువారం రాత్రి కురిసిన వర్షం రుతుపవనాల క్రియాశీలతకు నిదర్శనమని, రాబోయే రోజుల్లోనూ ఇలాంటి వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు.

# పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి

## సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు




**భూపాలపల్లి జూన్ 12 పల్లె వెలుగు ప్రతినిధి:** చిన్నపిల్లలు ఉండాల్సింది బడిలో కానీ పనిలో కాదని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.చిన్న పిల్లలు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఐక్య రాజ్య సమితి తీసుకున్నటువంటి ఈ నిర?యంతో యావత్తు ప్రపంచం బాల కార్మిక నిర్మూలన కోసం కదులుతుందని తెలిపారు.బాలకార్మిక నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా నడవాలని వారు అన్నారు. పాఠశాల ఆవరణంలో జడ్జి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, జి. అఖిల,అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. అక్షయ,సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనందరావు,ఎం.డి. రఫీక్,ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న,సరోత్తం రెడ్డి, శ్రీనివాస్,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# లక్షెట్టిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవం.





## ముఖ్య అతిథిగా మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు.

మంచిర్యాల బ్యూరోచీ జూన్ 12, పల్లె వెలుగు లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ లో 10.20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, %ట++జజ% చైర్మన్ కోట్నాక తిరుపతి , జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ తో కలిసి ప్రారంభించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు. ఈ సందర్భంగా మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ..... నేను చదువుకున్న పాఠశాలను నూతనంగా నిర్మించి ప్రారంభించడం నా అదృష్టమని అన్నారు.. ఈ భవనాలను నిర్మించడానికి సహకరించిన అధికారులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇంటర్మీడియట్ పదో తరగతి ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించి, విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు అందజేశారు. ముందుగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, జిల్లా డిసిసి అధ్యక్షురాలు సురేఖ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, %ణజూ% భాస్కర్ లను అధికారులను, ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో %ణజూ% భాస్కర్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





# అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అణగారిన వర్గాలకు పదవులు : మంత్రి సీతక్క





**- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే దేశంలోని అణగారిన వర్గాలకు రాజ్యాంగ పదవులు దక్కాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**- తాడ్వాయి మండల కేంద్రంలో**

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 12: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే దేశంలోని అణగారిన వర్గాలకు రాజ్యాంగ పదవులు దక్కాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ల మంగళవారం తాడ్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత గిరిజన ఆదివాసి నాయకుల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

అనంతరం జరిగిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతు మహానుభావుని విగ్రహావిష్కరణ ఈ రోజు తన చేతుల మీదుగా నేడు తాడ్వాయి మండల కేంద్రములో ఆవిష్కరించడం సంతోషంగా ఉందని రాజ్యాంగ ఫలాలు పేద బడుగు, బలహీన వర్గాలకు దక్కేలా చేసిన అంబేద్కర్ విగ్రహాలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. జిల్లా, మండల అంబేద్కర్ యువజన సంఘాల సహకారంతో నేడు అంగరంగ వైభవంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసుకోవడం సంతోషానిచ్చిందని మంత్రి సీతక్క నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ రియాజ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారితో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు దళిత ఆదివాసి గిరిజన రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# అహ్మదాబాద్ విమాన ప్రమాదం: డీఎన్ఏ టెస్టులు చేశాకే మృతులను ప్రకటిస్తామన్న అమిత్ షా

**అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదంపై అమిత్ షా దిగ్భ్రాంతి**

**ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన కేంద్ర హోంమంత్రి**

**విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నట్లు వెల్లడి**

అహ్మదాబాద్‌లో గురువారం చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన అహ్మదాబాద్‌కు చేరుకుని, ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రులలో పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ దుర్ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర విచారాన్ని నింపిందని తెలిపారు.

క్షతగాత్రులను పరామర్శించిన సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, "ఈ ఘటనతో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది" అని తన ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉన్నారని ఆయన వెల్లడించారు. "విమాన ప్రమాదం నుంచి ఒకరు క్షేమంగా బయటపడినట్లు తెలిసింది. నేను అతడిని కలిశాను" అని అమిత్ షా తెలిపారు.

మృతుల గుర్తింపు ప్రక్రియ గురించి వివరిస్తూ, "మృతుల గురించి తెలుసుకొనేందుకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నాం. డీఎన్ఏ టెస్టులు పూర్తి చేసి, నిర్ధారించుకున్న తర్వాతే మృతుల వివరాలను అధికారికంగా ప్రకటిస్తాం" అని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు.



# కడుపు లో ఉండే మొత్తం మురికిని శుభ్రం చేసే ఒక సూపర్ చేసే డ్రింక్



అనంతపురం జూన్ 12 పల్లె వెలుగు, కడుపు శుభ్రం గా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారు. కాస్త తేడా ఉన్న రకరకాల సమస్యలు వెంటాడతాయి. కడుపులో మలినాలు పేరుకుపోయే కొద్దీ అనారోగ్యాలు పెరుగుతాయి. మరి ఈ మురికిని ఎలా వదిలించుకోవాలి. దీనికి సమాధానం చెప్పారు ఓ న్యూట్రిషనిస్ట్. చాలా సులభంగా కడుపులో ఉన్న టాక్సిన్స్ ని బయటకు వెళ్లగొట్టే చిట్కా చెప్పారు. ఈజీగా ఇంట్లోనే తయారు చేసుకోగలిగే ఓ డ్రింక్ తో డిటాక్స్ చేయొచ్చని వివరించారు. పైగా..ఈ డ్రింక్ తయారు చేయడానికి ఏవేవో కొనాల్సిన పని లేదు. దాదాపు రెగ్యులర్ గా వాడే పదార్థాలతోనే తయారు చేసుకోవచ్చు. కేవలం పొట్టనే కాదు. లివర్ ని కూడా డిటాక్స్ చేసేస్తుంది ఈ డ్రింక్. కడుపులో ఉంటే మైక్రోబయోమ్ ని పెంచి ఆహారం సులభంగా జీర?ం అయ్యేలా తోడ్పడుతుంది. మరి..ఈ డ్రింక్ తయారు చేసుకోడానికి ఏయే పదార్థాలు అవసరం అవుతాయి. ఎలా తయారు చేసుకోవాలి. ఈ వివరాలు చూద్దాం.

**బిలివర్, గట్ కి ఒకటే డ్రింక్** శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోతున్నాయి అంటే..లివర్ సరైన విధంగా పని చేయడం లేదని అర్థం. అంటే.. ఆ స్థాయిలో అనారోగ్యకరమైన ఆహార పదార్థాలు తింటున్నామని. అయితే..లివర్ తో పాటు కడుపులోనూ టాక్సిన్స్ ఎక్కువైపోతాయి. ఈ రెండింటి మధ్య బ్యాలెన్స్ తప్పిందంటే చాలా సమస్యలు వస్తాయి. ఈ ఇబ్బంది తలెత్తకుండా ఉండాలంటే రెండింటినీ ఒకేసారి క్లీన్ చేసేయాలి. అలాంటి డ్రింక్ గురించే ఇప్పుడు చెప్పుకోబోతున్నాం. న్యూట్రిషనిస్ట్ రికమెండ్ చేసిన ఈ డ్రింక్ తాగితే పొట్టతో పాటు లివల్ కూడా శుభ్రమైపోతుంది.

**కావాల్సిన పదార్థాలు** ఈ డ్రింక్ తయారు చేసుకోడానికి కొన్ని పదార్థాలు అవసరం అవుతాయి. వాటిలో మొదటిది యాపిల్ సైడర్ వెనిగర్. దీంతో పాటు నిమ్మరసం,అల్లం పొడి, పసుపు, మిరియాలు కావాలి. వీటన్నింటనీ కలిపి తాగడానికి అనువుగా వేడి నీళ్లు అవసరం అవుతాయి. అయితే..వీటిని ఎలా పడితే అలా కాకుండా న్యూట్రిషనిస్ట్ చెప్పిన మోతాదులో తీసుకుంటే ఈజీగా డిటాక్స్ డ్రింక్ తయారవుతుంది. ఇందులో కలుపుకునే ప్రతి పదార్థానికీ ప్రత్యేకత ఉంది. అన్నింట్లోనూ ఔషధ గుణాలున్నాయి. అయితే...మోతాదు మించడం వల్ల ఇబ్బందులు వస్తుండొచ్చు. అందుకే ఏ క్వాంటిటీలో వీటిని కలుపుకోవాలో చూద్దాం.

**ఎలా తయారు చేసుకోవాలి** ముందుగా ఓ టేబుల్ స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోవాలి. ఆ తరవాత అర టేబుల్ స్పూన్ అల్లం పొడి వేయాలి. అందులోనే పావు టేబుల్ స్పూన్ పసుపు కలపాలి. ఆ తరవాత చిటికెడు నల్ల మిరియాలు యాడ్ చేయాలి. ఇందులో ఓ కప్పు వేడి నీళ్లు పోయాలి. చివర్లో ఓ నిమ్మచెక్క రసం అందులో కలపాలి. ఇందుల ప్రతి ఇన్ గ్రీడియెంట్ సరైన విధంగా కలిసేంత వరకూ బాగా మిక్స్ చేయాలి. అంతే. కడుపు, లివర్ లో ఉన్న టాక్సిన్స్ ని బయటకు పంపేసే డిటాక్స్ డ్రింక్ రెడీ అయిపోతుంది. అయితే..దీన్ని ఎప్పుడు పడితే అప్పుడు వాడడం వల్ల ప్రయోజనం ఉండదు. అందుకే..న్యూట్రిషనిస్ట్ చెప్పిన టైమ్ లో, చెప్పిన విధంగా తాగితే మంచి ఫలితాలు కనబడతాయి.

**ఎలా తాగితే మంచిది** ఈ డిటాక్స్ డ్రింక్ ని పరగడుపున వారం రోజుల పాటు తాగితే చాలా మంచిది. ఆ సమయంలో జీర? వ్యవస్థ చాలా యాక్టివ్ గా ఉంటుంది. అందుకే..ఎక్కువ ప్రయోజనం పొందాలంటే అప్పుడు తాగడమే బెటర్. అయితే..ఇది కాస్త వేడిగా ఉన్నప్పుడు తాగాలి. గోరు వెచ్చగా ఉన్నా పరవాలేదు. కానీ..వేడిగా ఉన్నప్పుడు తాగితేనే పేగుల్లో కదలిక వస్తుంది. పైగా ఒకేసారి గటగటా తాగడం కాకుండా మెల్లమెల్లగా సిప్ చేస్తూ ఉండాలి. ఇలా చేయడం వల్ల ఇందులో ఉన్న పదార్థాలన్నీ సరైన విధంగా ఒంటికి పడతాయి. జీర? సమస్య కూడా తగ్గిపోతుంది. పరగడుపున తాగడం వల్ల శరీరానికి కావాల్సిన ఎనర్జీ వస్తుంది. ఫలితంగా రోజంతా యాక్టివ్ గా ఉండేందుకు వీలవుతుంది.

**ఎన్నో ప్రయోజనాలు** ఈ డ్రింక్ లో వాడిన అన్ని పదార్థాలూ ఆరోగ్యానికి మంచి చేసేవే. ముఖ్యంగా యాపిల్ వెనిగర్ విషయానికొస్తే.. అందులో అసిటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది పొట్టలో ఉండే పీహెచ్ లెవెల్స్ ని బ్యాలెన్స్ చేస్తుంది. ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియాని ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి చేస్తుంది. ఫలితంగా జీర? సమస్యలనేవే రాకుండా పోతాయి. కడుపు ఉబ్బరమూ తగ్గిపోతుంది. ఇక ఇందులో కలిపిన నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్ ని సహజంగా డిటాక్స్ చేస్తుంది. ఇమ్యూనిటీ పెంచడంతో పాటు జీర? శక్తిని పెంచుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ ని తగ్గించి యాంటీ ఆక్సిడెంట్ గా పని చేస్తుంది.

**మరి కొన్ని లాభాలు** అల్లంలో యాంటీ ఇన్ ఫ్లమేషన్ గుణాలుంటాయి. ఇవి జీర? శక్తికి తోడ్పడడంతో పాటు పొట్టలో ఇరిటేషన్ ని తగ్గిస్తుంది. గ్యాస్ట్రిక్ సమస్యనూ తొలగిస్తుంది. పసుపులో యాంటీ బ్యాక్టీరియా గుణాలతో పాటు యాంటీ ఇన్ ఫ్లమేషన్ గుణాలుండడం వల్ల లివర్ డిటాక్స్ కీ బాగా పని చేస్తుంది. మిరియాలు వల్ల పసుపులో ఉండే కర్ క్యుమిన్ సరైన విధంగా శరీరానికి అందుతాయి. పైగా..ఇందులో డిటాక్స్ గుణాలుంటాయి. ఇక వేడి నీళ్ల వల్ల జీర? వ్యవస్థ యాక్టివ్ అవుతుంది. సులువుగా మల విసర్జన జరిగి గట్ హెల్త్ బాగుంటుంది.

**ఆరోగ్యమే మాహాభాగ్యం**

# దొంగతనాల్లో డబుల్ సెంచరీ... మహారాష్ట్రలో అరెస్ట్ చేసిన విశాఖ పోలీసులు

రాష్ట్రాల సరిహద్దులు దాటి వందలకొద్దీ దొంగతనాలకు పాల్పడుతున్న ఒక పేరుమోసిన అంతర్రాష్ట్ర దొంగను విశాఖపట్నం నగర పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు. నిందితుడు మహమ్మద్ సలీం ఖురేషీ ఇప్పటివరకు సుమారు 200కు పైగా ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే, మే 2వ తేదీన విశాఖపట్నంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంట్లో బంగారం, వెండి వస్తువులు దొంగిలించబడ్డాయని బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. "విశాఖ నగర క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, క్లూస్ టీమ్ సహాయంతో కీలక ఆధారాలు సేకరించారు. దర్యాప్తును వేగవంతం చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశాం" అని కమిషనర్ బాగ్చీ వివరించారు. పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని క్షుణ?ంగా పరిశీలించారు. దీంతోపాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకున్నారు. "అనుమానితుల ఫోటోలను వాట్సప్ వంటి మాధ్యమాల ద్వారా మా నెట్‌వర్క్‌లో పంపిణీ చేసి ఆరా తీశాం. ఈ క్రమంలో, ఈ దొంగతనానికి పాల్పడింది అంతర్రాష్ట్ర దొంగ మహమ్మద్ సలీం ఖురేషీ అని మా దర్యాప్తులో స్పష్టమైంది" అని సీపీ తెలిపారు. నిందితుడు మహమ్మద్ సలీం ఖురేషీ మహారాష్ట్రలో తలదాచుకున్నట్లు పోలీసులకు కచ్చితమైన సమాచారం అందింది. దీంతో, ఒక ప్రత్యేక బృందం మహారాష్ట్రకు వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకుంది. విచారణలో, ఖురేషీ కేవలం విశాఖపట్నంలోనే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో సుమారు 200కు పైగా దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడని కమిషనర్ బాగ్చీ వెల్లడించారు. "నిందితుడి నుంచి 211 గ్రాముల బంగారు ఆభరణాలు, 4 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నాం. ఈ కేసును ఛేదించడంలో విశాఖ పోలీసులు చూపిన ప్రతిభ అభినందనీయం," అని శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. ఈ అరెస్టుతో పలు అపరిష్కృత దొంగతనం కేసులకు ముగింపు పలికినట్లయింది.



# ఏడాదిలోనే.... అభివృద్ధికి చిరునామా గా కూటమి ప్రభుత్వం,

**- చంద్రబాబు బుడ్డా తోనే అభివృద్ధి సాధ్యం,**
**- ఏడాది పాలనలో మహా భివృద్ధి చూపించిన కూటమి,**
**- ఏడాది పాలన పూర్తి కావడంతో నాయకుల సంబరాలు,**



**ఆత్మకూరు జూన్ 12 పల్లె వెలుగు** అధికారం చేపట్టిన ఏడాదిలోనేముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే బుడ్డానాయకత్వంలో ఆటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో ఊహించని అభివ ృద్ధిని సాధించి కూటమి ప్రభుత్వాన్ని అభివ ృద్ధికి చిరునామాగామార్చాలని టిడిపి నాయకులు వంగాల శివరామిరెడ్డి పట్టణ అధ్యక్షుడు వేణు మండల అధ్యక్షుడు రవీంద్రబాబు, వెంకట్రావులు అన్నారు, గురువారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తి కావడంతో పూటలు నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక గౌడు సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికి సాధ్యమైందని అన్నారు, ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి పట్టం కడితే వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన మాట ప్రకారం పథకాలను అమలుచేసి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత చంద్రబాబు నాయుడు బుడ్డా లకే దక్కిందని అన్నారు, ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తే చంద్రబాబు నాయుడు సంపద స ృష్టిస్తూ ప్రస్తుత భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉండేలా పాలన సాగిస్తూ విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని అన్నారు, రాష్ట్ర సంపదను కొల్లగొట్టి వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని దాన్ని సరిచేస్తూ చంద్రబాబు నాయుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి లు అవిశ్రాంతిగా క ృషి చేస్తూ రాష్ట్ర ప్రజలకు ఉజ్వాల భవిష్యత్తును అందించి స్వరా?ంధ్రప్రదేశ్ గా మార్చేందుకు క ృషి చేస్తున్నారని అన్నారు, ఏడాది కాలంలోనే అభివ ృద్ధి అంటే ఏమిటో చూపించి ప్రజల గుండెల్లో అభివ ృద్ధికి చిరునామాగా నిలిచారని హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కుటుంబ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

## విమాన ప్రమాద ఘటన పై దిగ్బ్రాంతి వ్యక్తం చేసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు** గుజరాత్ రాష్ట్రంలోని అహ్మాదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు దిగ్బ్రాంతి వ్యక్తం చేసారు... మాఘాని నగర్ లోని వైద్య కళాశాల భవనం పై విమానం కూలిన ఘటనలో 242 మంది ప్రయాణికులు మ ృతి చెందడం తో పాటు, పలువురు వైద్య విద్యార్థులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు...మ ృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్న ఆయన.. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు..

# ఘనంగా పాఠశాలలు పునః ప్రారంభం



**మామిడి తోరణాలు, పూలతో పాఠశాల అలంకరణ.**
**పుష్పగుచ్చాలు అందజేసి విద్యార్థులు, తల్లిదండ్రులకు స్వాగతించిన ఉపాధ్యాయ బ ృందం.**
**తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ సందర్శించిన ఎంపీడీఓ క్రాంతి.**

**కేసముద్రం, జూన్ 12 పల్లె వెలుగు** నూతన విద్యా సంవత్సరం 2025-26 ప్రారంభం సందర్భంగా గురువారం పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలు పాఠశాలలను ఉపాధ్యాయులు మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు అధికారులను పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. మండలంలోని తాళ్లపూసపల్లి ఉన్నత పాఠశాలను ఎంపీడీవో క్రాంతి సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో క్రాంతి విద్యార్థులకు చక్కని సలహాలు సూచనలు అందజేయడంతో పాటు వారికి ప్రభుత్వం అందజేసిన ఉచిత యూనిఫామ్, పాఠ్య పుస్తకములు, నోట్ బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎంపిడిఓ క్రాంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బ ృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆప్ కమిటీ చైర్మన్ నరేటి మల్లేశ్వరి, పాఠశాల శ్రేయోభిలాషి నరేటి కొమురయ్య, కందుకూరి దాసు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ దుస్స సుధాకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం.

**- చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలు చేర్పించాలి..!**
**- ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ**

**నందికొట్కూరు జూన్ 12(పల్లె వెలుగు**గ్రామీణ ప్రాంతాలలోని చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని నందికొట్కూరు రూరల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ తల్లిదండ్రులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం రెండవ సెంటర్ నందు అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ మూడు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు మంచి పౌష్టికాహారం, మంచి ఆటపాటలతో కూడిన కథనాలు, స ృజనాత్మకతతో కూడిన విజ్ఞానం, అక్షరాలు నేర్పిస్తారని తల్లిదండ్రులకు తెలిపారు. ఇవన్నీ చిన్నారులకు మానసికంగా ,శారీరకంగా ఎంతో దోహదపడతాయని తెలిపారు. వీటిపై తల్లిదండ్రుల అవగాహన పెంచుకొని చిన్నారులను సెంటర్లకు పంపించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శెట్టి లలితమ్మ , వెంకటరమణమ్మ , ఇందిరమ్మ, అంగన్వాడీ ఆయాలు శ్రీలక్ష్మి ,సుశీలమ్మ ,మమత చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి బడిబాట చిన్నారుల జీవితానికి వెలుగు బాట.

**అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడి బాట ర్యాలీ.**





**నందికొట్కూరు జూన్ 12(పల్లె వెలుగు )** అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 17 20,30 అంగన్వాడి సెంటర్ కేంద్రాల అంగన్వాడీ టీచర్లు మరియు చిన్నారుల తల్లిదండ్రులతో కలిసి అంగన్వాడి బడిబాట కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా వీధుల వెంట తిరుగుతూ తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు లభించే పోషకాహార పదార్థాలు మరియు వ్యాధి నిరోధక టీకాలు, ఆటపాటలతో కూడిన సామూహిక అక్షరాభ్యాసాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చిన్నారులకు అందించడం జరుగుతుందని, తమ చిన్నారులను కేంద్రాల్లో చేర్పించాలని, చిన్నారుల జీవితాలకు వెలుగు బాటగా అంగన్వాడి కేంద్రాలు నిలుస్తున్నాయని అంగన్వాడి టీచర్ వెంకటమ్మ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయా అంగన్వాడి కేంద్రాలలో గరవేతులకు శ్రీమంతుల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు చిన్నారులు పాల్గొన్నారు.

## సమత ఇంటిగ్రేటెడ్ ప్లే వే పాఠశాల ప్రారంభం.




**కేసముద్రం, జూన్ 12:పల్లె వెలుగు** పిల్లలకు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరమైన ఆటపాటలతో కూడిన విద్యను అందించే ద ృఢ సంకల్పంతో కేసముద్రం మండల కేంద్రంలో నూతనంగా సమత ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ ప్లే వే పాఠశాలను విద్యా రంగంలో చాలా సంవత్సరాల అనుభవం గడించిన బాణాల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈ ప్లేవే పద్ధతి ద్వారా ఒకటి నుండి 5వ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకుంటామని నాగరాజు తెలిపారు. ఈ పాఠశాల ప్రారంభోత్సవంలో స్టేషన్ మాజీ సర్పంచ్ అల్లం రమ, డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, తొనుపునూరి భాస్కర్, ఓలం గోవర్ధనగిరి, ఓలం మురళి, కోయగూరి యాకూబ్ రెడ్డి, పాయిరాల ప్రభాకర్, తేరాల సమ్మయ్య, భాస్కర్ రెడ్డి, ఆగే వెంకన్న, కరుణాకర్, ఎండి చాంద్ పాషా లు పాల్గొన్నారు.



# యోగాతోనే ఆరోగ్యం

**బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్**






**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ,** కుప్పం,జూన్ 12 : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల చైర్మన్ బీసీ నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ బీసీ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... యోగ అంటే శారీరక వ్యాయామాలు, ఆసనాలు చేయడం ద్వారా మన మేదశక్తి ఆత్మవిశ్వాసం పెంపొందిస్తుందన్నారు. యోగ చేయడం వలన మానసిక ఒత్తిళ్లు తగ్గుతుందన్నారు. అంతేకాకుండా దర్గకాలికి వ్యాధి అయిన బిపి షుగర్ డయాబెటిక్ అదుపులో ఉంచుకోవచ్చు అన్నారు. కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ మాట్లాడుతూ... యోగా చేయడం ద్వారా శారీరక ఒత్తిళ్లు లేకుండా రక్త ప్రసరణ శ్వాస ప్రక్రియ సక్రంగా ఉంటుందన్నారు. యోగాతో ఏకాగ్రత పెరుగుతుందని, తమ కోపాన్ని అదుపులో ఉంచుతాయని పేర్కొన్నారు. అనంతరం యోగ గురువు గణేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బందులచే రకరకాల యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో బీసీఎన్ విద్యాసంస్థల సెక్రటరీ ఎన్ సాగర్ రాజ్, విభాగాధిపతులు, ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ జి ఎన్ కోదండరామయ్య, వీఆర్వో ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాధవన్ పాల్గొన్నారు.

## మోత్కూర్ లో అక్రమ మద్యం సీజ్ ఒకరు అరెస్ట్



**పల్లె వెలుగు జూన్ 12 వెలుగోడు:**మండలంలో గురువారం ఉదయం ఆత్మకూరు డీఎస్పీ ఉత్తర్వుల మేరకు, ఆత్మకూరు రూరల్ సీఐ పర్యవేక్షణలో వెలుగోడు పోలీసు స్టేషన్ ఎస్ఐ బీ. సురేష్ మరియు పోలీసు సిబ్బంది, వెలుగోడు మండలంలోని మోత్కూరు గ్రామంలో కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ దర్యాప్తులో, మోత్కూరు గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ రఫీ వయసు (32), %ూ/శీ% షేక్ మాబు అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండానే మద్యం బాటిళ్లు విక్రయిస్తుండగా పట్టుబడ్డాడు. అతని వద్ద నుండి మొత్తం 18 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు అతడిని అదుపులోకి తీసుకొని, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## ఏడాది పాలన లో హామీలు అన్ని అమలు

**అమరాపురం పల్లె వెలుగు జూన్ 12**: ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీలు నెరవేరుస్తున్నట్లు తెదేపా మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి లు తెలిపారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల్లో హామీలు అయిన ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉపాధ్యాయుల నియామపకం తదితర వంటి హామీలు అమలు చేయదున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డీలల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ క ృష?మూర్తి, నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు మంజు తారక్, మార్కెట్ యాడ్ డైరెక్టర్ విరూపాక్ష, జిల్లా మైనార్టీ అధ్యక్షులు దాదా పీర్, మాజీ సర్పంచ్ పాండు, సకునప్ప, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, మద్దన కుంట పంచాయతీ కన్వీనర్ రవి ప్రకాష్, వలస పంచాయతీ కన్వీనర్ నాగరాజు, చంద్రశేఖర్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ




**ఆళ్లగడ్డ ప్రతినిధిజనవరి 12 పల్లె వెలుగు** సీఎం సహాయక నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధిత కుటుంబాలకు రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పంపిణీ చేశారు ఆళ్లగడ్డ మండలం చింతకొమ్ముదిన్నె గ్రామానికి చెందిన పూజారి వెధవతి కి 75 వేలు రూపాయలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేతుల మీదుగా చెక్కు ను పంపిణీ చేశారు అలాగే ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన లింగం దిన్నె హుస్సేన్ బి కి 87500 చెక్కును అందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు సీఎం నారా చంద్రబాబు నాయుడు కు క ృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సంబరాలు



**బనగానపల్లె జూన్ 12 పల్లె వెలుగు** అవుకు మండలం రామాపురం గ్రామంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై ,ఏడాది పూర్తి అయిన శుభ సందర్భంగా అవుకు మండల టిడిపి అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి , పకీర గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వేములవాడకు నూతన బస్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేత.



**కేసముద్రం, జూన్ 12 పల్లె వెలుగు** : కేసముద్రం మండలంలోని కాట్రపల్లి, నెక్కొండ మండలంలోని నాగారం గ్రామాల మీదుగా వేములవాడ దైవదర్శనానికి వెళ్లే భక్తులకు కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోతు దస్రు నాయక్, నాగారం మాజీ సర్పంచ్ పరకాల బిక్షంలు గురువారం మహబూబాబాద్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దస్రు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న సందర్భంలో ఇల్లందు, మహబూబాబాద్ డిపోల నుండి బస్ సర్వీసులను పునఃప్రారంభించి ప్రజలకు, కాలేజీ, పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. దీనికి మహబూబాబాద్ డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే బస్సు సర్వీసులను నడిపిస్తామని హామీ ఇచ్చినట్లు దస్రు నాయక్ తెలిపారు.

# వెన్నుపోటు రాజకీయం ఎమ్మెల్యే కుటుంబానిదే

## నియోజకవర్గ అభివృద్ధి పై చర్చకు ఎమ్మెల్యే కు సవాల్ త్వరలో దొంగ ఎవరో దొర ఎవరో తెలుస్తుంది

## టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి




**మంత్రాలయం, జూన్ 12, న్యూస్ :-** వెన్నుపోటు రాజకీయం మంత్రాలయం ఎమ్మెల్యే కుటుంబానికే సాధ్యమని ,చంద్రబాబు పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివ ృద్ధి పై చర్చకు సిద్ధమని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి కి సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీ ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందరరేగా గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ఆయన స్వగ ృహంలో కేకు కట్ చేసి సంబరాలతో ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ చల్లని చంద్రన్న నేత ృత్వంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ఏడాది పాలనలో అమలైన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఇటీవల వెన్నుపోటు దినంగా చేపట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఫిల్మ్ అసిస్టెంట్ల ఉద్యోగాలను 4 లక్షలకు అమ్ముకొన్నారని మాపై విమర్శలు చేశారని అలాంటి పనులు చేసే అలవాటు మాకు లేదన్నారు. గత 15 ఏళ్లలో మీరు నాలుగు మండలాలను మీ కుటుంబ సభ్యులకు అప్పగించి దోచుకున్నారని విమర్శించారు. కోసిగి మండలంలోని కందుకూరులో భూ దందా చేసింది ఎవరో బయట పడిందని, మీరు చేసిన అక్రమాలను బయట పెడతామని హెచ్చరించారు. వెన్ను పోట్లు మీరు చేసి మీరే వెన్నుపోటు దినోత్సవం జరుపుకోవడం హాస్యాస్పదం అన్నారు.

మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి తల్లి కి చెల్లికి ఆస్తుల విషయంలో వెన్నుపోటు పొడిచాడని సొంత బాబాయిని అధికారం కోసం చంపి వెన్నుపోటు పొడిచింది ఆయనే అన్నారు. ఇక మీ కుటుంబంలో మీ నాన్న భీమారెడ్డి టిడిపి నుండి ఎమ్మెల్యే గా గెలిచి ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి నాదేండ్ల భాస్కర్ కు మద్దతు ఇచ్చారని మీరు కూడా 2009 లో టిడిపి నుండి ఎమ్మెల్యే గా గెలిచి చంద్రబాబుకు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ లో చేరింది మరిచారా అని ప్రశ్నించారు. 15 ఏళ్లలో మీరు చేసిన అభివ ృద్ధి పనులు గురించి, 2014 లో టిడిపి పాలనలోనూ ఈ ఏడాది టిడిపి పాలనలో నియోజకవర్గంలో జరిగిన అభివ ృద్ధి పనుల పై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ విషు?వర్ధన్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు ముత్తురెడ్డి పల్లెపాడు రామిరెడ్డి సురేష్ నాయుడు రఘునాథ్ రెడ్డి రాకేష్ రెడ్డి బసలదొడ్డి ఈరన్న వెంకటపతి అడివప్ప గౌడు చావిడి వెంకటేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వం తోనే గ్రామాల అభివ ృద్ధి సాధ్యం





## - టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి

**కొత్తపల్లి - పల్లె వెలుగు :** టిడిపి ప్రభుత్వంతోనే గ్రామాల అభివ ృద్ధి సాధ్యమని, టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ లింగస్వామి గౌడ్ సర్పంచ్ లక్ష్మీదేవి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్రా శివానందరెడ్డి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆదేశాల మేరకు రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయింది కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏడాదిలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చిన ఘనత ఉంది అన్నారు.

నందికొట్కూరు నియోజకవర్గం అభివ ృద్ధి కోసం పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రత్యేక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివ ృద్ధి పథంలో నడపడం జరుగుతుంది అన్నారు. ఇప్పటికే కొత్తపల్లి మండలంలో ఇచ్చిన మాట ప్రకారం కోట్లాది రూపాయలతో సిసి రహదారులు నిర్మించడం జరిగింది అన్నారు. రానున్న రోజుల్లో కూడా మండల అభివ ృద్ధి కోసం ప్రత్యేక నిధులు తెప్పించుకొని ఆదర్శ మండలంగా చేసేందుకు క ృషి చేస్తామన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఔఅలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న పాఠశాల పుస్తకాలు బ్యాగులు సంబంధించిన కిట్టు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు యాదవ్ అమర్నాథ్ యాదవ్ లింగస్వామి యాదవ్ నాగేశ్వరరావు గౌడు స్వామన్న రహీం ఖాన్ రాము పోత నారాయణ జానకి రాముడు మహేష్ పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ

## కర్నూలు కలెక్టరేట్ ఎదుట వైయస్ఆర్ కాంగ్రెస్ యువజన విద్యార్థి విభాగాలు ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు జూన్ 12** కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఖండిస్తూ, యువత%--%విద్యార్థుల హక్కుల సాధన కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో జూన్ 13న కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫీజు పోరు నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు డి.నజీర్ అహ్మద్, విద్యార్థి విభాగ అధ్యక్షుడు బాలరాం యాదవ్ వెల్లడించారు.

వారు మాట్లాడుతూ "వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో యువత ఆశావహంగా ముందుకు సాగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి భత్యం వంటి పథకాలతో విద్యార్థులకు భరోసా, ఉద్యోగాల కల్పనకు సమగ్ర కార్యాచరణ అమలులో ఉండేది. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం బాధ్యతారహిత ధోరణితో పూర్వ ప్రభుత్వం చేపట్టిన ప్రజాప్రయోజన కార్యక్రమాలను నిలిపివేసింది, అన్నారు. నిరుద్యోగ భ ృతి నిలిపివేత, ఫీజు రీయింబర్స్‌మెంట్ జాప్యం, ఉద్యోగ నోటిఫికేషన్ల లేమి, పరీక్షల్లో అవినీతి, పేపర్ల లీకేజీలు ఇవన్నీ యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం. నేటి విద్యార్థులు, యువత తమ హక్కుల కోసం నిలబడాల్సిన అవసరం దట్టంగా ఉంది" అని వారు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా ఒక సంవత్సరం గడిచినప్పటికీ, విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం, అలాగే "యువగళం" పేరుతో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఉద్యోగాలు ఇచ్చే వరకు నెలకు ?3,000 నిరుద్యోగ భ ృతి అందిస్తామని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించడం యువతను తీవ్రంగా నిరాశకు గురిచేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, రేపు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిందని, అందుకు అనుగుణంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున యువత పాల్గొంటుందని వారు తెలిపారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు, యువత భవిష్యత్తు కోసం గళమెత్తే ఉద్యమం. పాత ప్రభుత్వంలో అమలైన పథకాలను తిరిగి ప్రారంభించాలన్న డిమాండ్‌తో నిరసన చేపడుతున్నాం. ప్రతి జిల్లా నుంచి యువత గళమెత్తాలి" అని యువజన నేతలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు హుస్సేన్, విజయ్, గిడ్డయ్య, నభి, రసూల్ తదితరులు పాల్గొననున్నారు.

# పూజారుల అతిథి గ ృహ సముదాయ భవనం ను ప్రారంభించిన ...

## రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.





**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 12:** ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం లో ఒక కోటి 98 లక్షల తో నిర్మించిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, మేడారం పూజారుల అతిథి గ ృహ సముదాయ భవనం ను గురువారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. అంతకుముందు మంత్రి సీతక్క శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ మేడారం యం. వీరస్వామి, ఓ ఎస్ డి రవీందర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు, పరిశీలకులు ఎన్ కవిత, పూజార్లు, మునీందర్, మహేశ్,నితిన్,కిష్టయ్య,కాకా వెంకటేశ్వర్లు,కాకా కిరణ్, కాక సారయ్య, దెబ్బకట్ల గోవర్ధన్, బోజా రావు, క్రాంతి సూపర్డెంట్ మరియు దేవస్థాన సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## విమాన ప్రమాదంలో బతికిన ఒకే ఒక్కడు అహ్మదాబాద్ విమాన ఒకే ఒక వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ సిపి జీఎస్ మాలిక్





విమాన ప్రమాదంలో బతికిన ఒకే ఒక్కడు అహ్మదాబాద్ విమాన ఒకే ఒక వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ సిపి జీఎస్ మాలిక్ 11 ఏ సీటులోని విశ్వాస్ కుమార్ రమేష్ బయటపడ్డారన్నారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు విమాన ప్రమాదంలో బతికిన ఒకే ఒక్కడు అహ్మదాబాద్ విమానప్రమాదంలో ఒకే ఒక వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ సిపి జీఎస్ మాలిక్ 11 ఏ సీటులోని విశ్వాస్ కుమార్ రమేష్ బయటపడ్డారన్నారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు

# మేడారం జాతర కు బస్ డిపో, నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయాలి.



## మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం. రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 12:** మారుమూల గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ లతో కలిసి నాలుగు కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్ డిపో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరు నాగారంలో బస్ డిపో, 50 లక్షలతో మంగపేట మండలంలో చిన్న నూతన బస్టాండ్ నిర్మాణం, నూతన కలెక్టరేట్ వచ్చే వారి సౌకర్యార్థం ములుగు గట్టమ్మ ప్రాంతంలో బస్సు స్టాండ్ మంజూరు చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు త్వరలోనే బస్సులు మంజూరు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రవాణా వ్యవస్థ సరిగా లేకపోవడంతోనే ఒక ప్రాంతం మారుమూల ప్రాంతంగా ఉంటుందని , ఏ ప్రాంతాలకైతే ప్రధాన వ్యవస్థ మెరుగుగా ఉంటుందో ఆ ప్రాంతాలు త్వరగా అభివ ృద్ధి చెందుతాయని , ములుగు ప్రాంతంలో నేషనల్ హైవే అందుబాటులోకి రావడం అదేవిధంగా మారుమూల ప్రాంతాలకు కూడా రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ములుగు జిల్లా అతివేగంగా అభివ ృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రత్యేకంగా నేషనల్ హైవే కోసం 400 కోట్ల రూపాయలతో పసర సమీప నుంచి ఛత్తీస్ ఘడ్ బార్డర్ టేకులగూడెం వరకు మంజూరు అయి ఉందని త్వరలోనే పూర్తిస్థాయిలో నేషనల్ హైవే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రానికి సుమారు 30 - 40 కిలోమీటర్ల దూరంలో బస్సు డిపోలు ఉన్నాయని ఏటూరు నాగారంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా ములుగుతో పాటు ఏటూరు నాగారం చుట్టుపక్కల గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. మంజూరు అయిన బస్ డిపో, నూతన బస్టాండ్ నిర్మాణం మేడారం జాతర వరకు సిద్ధం చేయాలని , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ఘనంగా ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా ప్రజల గుండెల్లో అధికారులు ప్రభుత్వం చేసిన మంచి పనులు చిరకాలం గుర్తు ఉంటాయని అన్నారు.

**ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు**

**సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు,** జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, రీజినల్ మేనేజర్ వరంగల్ విజయ భాను, డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్ అర్పిత, మండల ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం.





**మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 12 : మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళల పేరునే అన్ని పథకాలను మంజూరు చేస్తున్నదని, నేడు ఇందిరమ్మ ఇళ్ళను సైతం మహిళల పేరునే మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం ఐ టి డి ఏ గిరిజన భవనంలో ఏటూరు నాగారం, ఎస్ ఎస్ తాడ్వాయి, కన్నాయి గూడెం, మంగపేట మండలాల్లోని నిరుపేదలకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి ఇందిరమ్మ గృహాల నిర్మాణ కోసం మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు నియోజకవర్గానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 5 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడమే కాకుండా సంబంధిత మంత్రి మరో వెయ్యి ఇండ్ల మంజూరు కి అనుమతిచ్చారని, మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆశించారు. గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత ప్రభుత్వం సంవత్సరానికి వెయ్యి ఇండ్లను కూడా మంజూరు చేయలేదని, నేటి ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సరానికి 3500 ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతుందని వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని, రుణాలు పొందుతున్న మహిళలు పలు వ్యాపారాలలో ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

# సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 12 ( పల్లె వెలుగు ) దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (12.06.2025) శ్రీ యస్. కుమార్ మరియు వారి బృందం, శ్రీశైలం వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, శివపాదమంజీరనాదం, శివశివ శంకర, శివస్తుతి, దేవీస్తుతి, తదితర గీతాలకు శరణ్య, కవిత, రజిత, శ్రావణి తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా %వ% నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.



# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 12 పల్లె వెలుగు ) లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (12.06.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విషు?, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయ స్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య



రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర?యించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదలీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృషా?నదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది

# పారిశుద్ధ్య కార్యక్రమం





శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 12 ( పల్లె వెలుగు ) స్వచ్ఛఆంధ్ర సేవా కార్యక్రమములో భాగంగా ఈరోజు (12.06.2025) క్షేత్ర పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతీ గురువారము క్షేత్రపరిధిలో ఈ విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది. ఈ రోజు జరిగిన స్వఛారేద్ర సేవాకార్యక్రమములో క్షేత్రంలోని పలు ప్రదేశాలలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది. క్షేత్రంలోని ప్రధానాలయ రహదారి, క్యూ కాంప్లెక్స్, పలు ప్రధాన రహదారులు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల ఈ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది. కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది. ఈ రోజు జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



# నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశా నికి తరలి వెళ్లిన ఆళ్లగడ్డ కాంగ్రెస్ నాయకులు

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సలహాలు, సూచనలు ఇవ్వండి**
**కష్ట పడ్డ ప్రతి కార్యకర్త కు న్యాయం చేస్తాం**
**స్థానిక సమస్యలపై పోరాటం చేయండి**
**పార్టీ లోకి యువకులు రావాలని పిలుపు**
**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన పీసీసీ**
**ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భరగొడ్ల హుస్సేన్ బాషా**

ఆళ్లగడ్డ ప్రతినిధిజూన్ 12 పల్లె వెలుగు నంద్యాల పట్టణంలో జరిగే కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భరగొడ్ల హుస్సేన్ బాషా ఆధ్వర్యంలో తరలి వెళ్లారు అనంతరం పట్టణములో ఉన్న సూరజ్ గ్రాండ్ హెూటల్ లో కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎఐసిసి సభ్యులు జెంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గసమావేశంలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ముఖ్య అతిథి గా మరియు ఏఐసీసిఐ సెక్రెటరీ రాయల సీమ ఇంచార్జ్ గణేష్ యాదవ్,ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి మునాని శ్రీనివాస రెడ్డి,పాల్గొన్న సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ కో ఆర్డినేటర్ల మీద చాలా బాధ్యత ఉందని,మీరు జనాల్లోకి వెళ్ళి పోరాటాలు చేయాల్సి ఉందని,ప్రతి వారం కనీసం రెండు కార్యక్రమాలు అయినా చేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. అదేవిదంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని గ్రామీణ స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయాలనీ,సోషల్ మీడియా వేదికగా ప్రతి ఒక్కరు ఒక సైన్యం లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో ఆళ్లగడ్డ మండల పట్టణ, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచుకు వదులు చెబుతూ! పంచాయతీ కార్యదర్శి రూటు వేరయా



అమరాపురం ( పల్లె వెలుగు ) జూన్ 12: మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు ముందున్న ఉరుకు కాలువ ఉండ వచ్చే వర్షపు నీరు దక్షిణ గొల్ల హట్టి వీధిలోకి మరుగునీరు వస్తున్నాయని ఆ కాలనీవాసులు వైకాపా సీనియర్ నాయకుడు, సర్పంచ్ వాగెష్ ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించి పంచాయతీ కార్యదర్శి, ఇంచార్జ్ ఈవో ఆర్ డి సుధాకర్ తో కలసి సమస్యపై పరిశీలించగా నామమాత్రపు వివరాలు తెలుపుతూ గతంలో మురుగు కాలువ నీళ్లు గ్రామం మధ్యలో ఉన్న చెరువు కాలువ ద్వారా వెళ్లేవని ప్రస్తుతం చెరువు కాలును కొంతమంది పూడ్చి వేయడంతో ఆ నీళ్లు కెనరా బ్యాంక్ పక్కనే ఉన్న పాడిబడిన ఇల్లు లోకి మళ్ళించారు ప్రస్తుతం గ ఆ బాబు నీ యజమానులు పూజ చేయడంతో మరుగు నీరు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ముక్తాయ పలకడానికి చర్యలు చేపట్టాలని స్థానికుల కోరుతున్నారు.

# ఘనంగా కే ఎన్ ఎం శివకుమార్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు



అమలాపురం మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ కుడలి నందు స్థానిక సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ జడ్పిటిసి కే నరసింహమూర్తి వారసుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కెఎన్ఎమ్ శివకుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్ మరియు తోటి నాయకులతో కలిసి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి హాజరైన ప్రతి ఒక్కరికి మరియు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి శివకుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ ఎంపీపీ కృష?మూర్తి మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, మంజు తారక్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు హాజరై ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పెట్రోల్ బంక్ ప్రాంగణం నందు కేఎన్ఎం శివకుమార్ యాదవ్ అభిమానుల పెద్ద ఎత్తున పుట్టినరోజు వేడుకలు ఏర్పాటు చేసి సంబరాలు జరుపుకున్నారు.

**printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com**